teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 201 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 17 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు

**డా. గుమ్మడి వెన్నెలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ**



హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు డాక్టర్ గుమ్మడి వెన్నెలను నియమిస్తూ ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు డాక్టర్ వెన్నెలను ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరి వెల్లడించారు. ప్రభుత్వ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు కార్యకలాపాలపై ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

## రాష్ట్ర ఖజానాపై రూ.1,500 కోట్ల మేర
# అదనపు భారం

- మార్చి నాటికి 10వేల "ఉద్యోగుల" పదవీ విరమణలు
- ఇప్పటికే ఏప్రిల్ నుంచి జులైకి 4,405 మంది రిటైర్డ్
- గత ప్రభుత్వం హయాంలో విరమణ వయస్సు పెంపు
- పదవీ వయస్సు పెంపుతో అధికం కానున్న ఆర్థికభారం
- 177 శాతం పెరిగిన చెల్లింపులు.. మరింత పెరిగే అవకాశం



**రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేకల్లా అంటే రానున్న మార్చి నాటికి దాదాపు 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు. ఇప్పటికే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై నాటికే 4,405 మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. దీంతో రాష్ట్ర ఖజానాపై అదనంగా రూ.1,500 కోట్ల మేర భారం పడుతున్నట్లు ఆర్థిక శాఖ అంచనా వేస్తున్నది.**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఆదాయం దేనికెంత ఖర్చు అవుతుందనే వివరాలను ఆర్థిక శాఖ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల తెప్పించుకున్నారు. ఇందులో జీతాలు, పెన్షన్‌లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి వాటికే ఎక్కువ మొత్తం వెళ్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక భారం తప్పించుకునేందుకు ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 సంవత్సరాల

మిగతా 2 లో





## ఆర్టిసి బస్సుల్లో స్మార్ట్ టిమ్స్ మెషీన్స్

- యూపీఐల నుంచి చెల్లింపులకు వెసులుబాటు
- క్రెడిట్ కార్డు సైతం స్వైప్ చేసుకునేలా సేవలు
- పాత మెషీన్లు మొరాయిస్తుండడంతో కొత్తవాటికి ఆర్డర్
- ప్రయోగాత్మకంగా బండ్లగూడ, దిల్‌సుఖ్ నగర్ డిపోల్లో అమలు
- దశలవారీగా 2,800 బస్సుల్లో ప్రవేశ పెట్టనున్న ఆర్టీసీ

హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ పరిధిలో బస్సు ప్రయాణికులను తరచూ వేధించే సమస్యల్లో ఒకటి చిల్లర, రెండు ఆలస్యంగా టికెట్లు ఇష్యూ చేయడం. టికెట్లు కొట్టే మెషీన్లు మొరాయిస్తుండడంతో కండక్టర్లు తిప్పలు పడాల్సి వస్తున్నది. కొన్నిసార్లు మొత్తానికే పని చేయకపోవడంతో ప్యాసింజర్లను బస్సు దింపి వేరే బస్సుల్లో పంపించాల్సి వస్తున్నది. ఇలాంటి ఘటనలు సిటీలో తరచూ

మిగతా 2 లో

## పూర్తయిన చర్లపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల పనులు

- త్వరలో సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయ్
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడి


తెలంగాణ బ్యూరో, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): చర్లపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు పూర్తి కాగా త్వరలో ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. రూ.428 కోట్లతో చర్లపల్లి రైల్వే స్టేషన్ లో కొత్త శాటిలైట్ టెర్మినల్, తగిన పార్కింగ్ సౌకర్యాలతో పెద్ద సర్క్యులేటింగ్ ప్రాంతం, అన్ని ప్లాట్ ఫారమ్‌లను

మిగతా 2 లో



## గ్రూప్ -3 ఎగ్జామ్స్‌కు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి

**రాష్ట్ర వ్యాప్తంగా హాజరుకానున్న 5.36 లక్షమంది అభ్యర్థులు**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): గ్రూప్ -3 ఎగ్జామ్స్ కు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ శాఖల్లోని పలు ఉద్యోగాల భర్తీకి నిర్వహించే గ్రూప్-3 పరీక్షలు ఆది, సోమవారాల్లో (నవంబర్ 17,18) జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5.36 లక్షమంది అభ్యర్థుల కోసం మొత్తం 1,401 కేంద్రాలను

మిగతా 2 లో



## మెట్రో రైలు సెకండ్ ఫేజ్లో మరో ముందడుగు

**మెట్రో మార్గానికి కావాల్సిన భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్**

హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో రైలు సెకండ్ ఫేజ్లో మరో ముందడుగు పడింది. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న 7.5 కిలోమీటర్ల మెట్రో మార్గానికి

మిగతా 2 లో

## మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

**షిండే అజిత్ పవార్ పై తీవ్ర విమర్శలు**





## విమాన సర్వీసులను పెంచనున్న ఎయిర్ ఇండియా

**173 సర్వీసులు నడుస్తుండగా, 250కు పెంచుతున్నట్టు ప్రకటన**

న్యూ ఢిల్లీ, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ శీతాకాల షెడ్యూల్‌లో భాగంగా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి తన విమాన సర్వీసులను గణనీయంగా

మిగతా 2 లో



## అమవాస్య బాంబులు.. కార్తీక పౌర్ణమికి కూడా పేలుతలేవ్

**మంత్రి పొంగులేటిపై కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అమవాస్యకు బాంబులు కొంటే కార్తీక పౌర్ణమి నాటికి కూడా పేలుతలేవు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. ఆయన తుస్సు బాంబుల శాఖ మంత్రి అని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్

మిగతా 2 లో

## డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం హాట్ కామెంట్స్**



హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ హాట్ కామెంట్స్ చేశారు. శనివారం వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి

మిగతా 2 లో



## దేశంలోనే తొలి మహిళా బస్ డిపో

**సిబ్బంది అంతా కూడా మహిళలే**

**ప్రారంభించిన రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్**

న్యూ ఢిల్లీ, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్ దిల్లీలో ప్రారంభించారు. దిల్లీలోని సరోజిని నగర్ లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే అని దీని కోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది

మిగతా 2 లో



## గృహ జ్యోతి పథకం సబ్సీడి రూ.180.62 కోట్ల విడుదల

**టీజీ డిస్కంలకు అందించనున్న ఈ మొత్తం**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి నవంబర్ నెలకు గాను విద్యుత్ సబ్సీడి వ్యయాన్ని తీర్చేందుకు

మిగతా 2 లో

# రాష్ట్ర ఖజానాపై రూ.1,500 కోట్ల మేర అదనపు భారం



మొదటి పేజీ తరువాయి

నుంచి 61కి పెంచింది. ఫలితంగా 2021-24 మధ్యకాలంలో ఎలాంటి పదవీ విరమణలు జరగలేదు. మూడేండ్లు పూర్తవడంతో ఈ ఆర్థిక సంవత్సరం నుంచి రిటైర్మెంట్లు మొదలయ్యాయి. వచ్చే మార్చి నెలాఖరు నాటికి ఇంకో ఐదారువేల మంది రిటైరవుతారని అంచనా. మూడేండ్ల తరవాత ఈ ఏడాది నుంచి భారీగా పదవీ విరమణలు పెరిగినందున రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్లకు ఆర్థికభారం అధికంగా పడుతోంది. 2014-15లో రాష్ట్రంలో మొత్తం 2,44,723 మంది పింఛన్ దారులకు రూ.7,046 కోట్లను పింఛన్ చెల్లించగా ఈ ఏడాది దానికన్నా 169 శాతం పెరిగి రూ.18,972 కోట్లకు చేరింది. వేతన సవరణలు, ఇంక్రిమెంట్లు, డీఏల కారణంగా ఉద్యోగులు, పింఛన్ దారుల సంఖ్య పెద్దగా పెరగకున్నా వారికి చెల్లించాల్సిన సొమ్ము భారీగా పెరుగుతున్నది. ఉదాహరణకు 2017-18లో రాష్ట్రంలో మొత్తం 2,57,604 మంది పింఛన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.11,417 కోట్లను ఫింఛన్ కింద చెల్లించింది. ఆ తరవాత ఏడేండ్లలో 2023-24లో పింఛన్ దారుల సంఖ్య 2,184 మంది అదనంగా పెరిగి 2,59,788కి చేరింది. కానీ పింఛన్లకు చెల్లించిన సొమ్ము మొత్తం రూ.11,417 కోట్ల నుంచి అదనంగా 44.50 శాతం పెరిగి రూ.16,498 కోట్లకు చేరింది. ఇక ఈ సారి నుంచి రిటైర్మెంట్లు ఏటా కనీసం 8 వేల నుంచి 10 వేల వరకు ఉండనున్నాయి. రిటైర్ అవుతున్న ఉద్యోగులకు యావరేజ్‌గా ఒక్కరికి కనీసం రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షలు ఆపైన బెనిఫిట్స్ రూపంలో అందుతాయి. దీంతో ఈ మేరకు వారికి చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో అదనంగా ఏటా రూ.4 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ అంచనా వేస్తున్నది. కొత్త వేతన సవరణ ఒప్పందం (పీఆర్సీ)తో పాట డీఏ పెంపు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా అమలుచేస్తే మరింత ఆర్థికభారం పెరగనుంది.

**177 శాతం పెరిగిన చెల్లింపులు**

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో 35 శాతానికి పైగా జీతాలు, పెన్షన్‌లు, బెనిఫిట్స్ వంటి వాటికే పోతున్నది. 2014-15లో జీతభత్యాలు, పింఛన్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన సొమ్ము రూ. 21,233 కోట్లుంటే ఈ ఆర్థిక సంవత్సరం అది రూ.59,013 కోట్లకు చేరింది. గత పదేండ్ల కాలంలో ఏకంగా 177 శాతం చెల్లింపుల భారం పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయంలో జీతభత్యాలు, పింఛన్లకు 35 శాతం, పాత అప్పులపై కిస్తీల చెల్లింపులకు మరో 40 శాతం ఈ ఏడాది వెచ్చిస్తున్నట్లు తేలింది. మిగిలిన 25 శాతం సొమ్ముతోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ఖర్చులన్నీ చేయాల్సి రావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. సంక్షేమ హాస్టళ్లు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు, ఇతర రాయితీలకు కూడా తప్పనిసరిగా నిధులు అవసరం కావడంతో నెలకు కనీసం రూ.4 వేల కోట్లయినా రుణాలు తీసుకోకపోతే ప్రభుత్వం ఆర్థికంగా ముందుకెళ్లలేని పరిస్థితి ఉన్నదని ఆర్థిక శాఖ రిపోర్టులో వివరించింది.

## విమాన సర్వీసులను పెంచనున్న ఎయిర్ ఇండియా



మొదటి పేజీ తరువాయి

పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ పట్టణాల నుంచి వారానికి 173 విమాన సర్వీసులు నడుస్తుండగా, 250కు (45 శాతం అధికం) పెంచుతున్నట్టు తెలిపింది. విశాఖపట్నం, విజయవాడ, గ్వాలియర్‌తో హైదరాబాద్‌కు నేరుగా సర్వీసులు అందుబాటులోకి వస్తాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరు, కోచికి సర్వీసులు పెరగనున్నట్టు ప్రకటించింది. సర్వీసుల పెంపు ఈ ప్రాంతాల వారికి సౌలభ్యంగా ఉంటుందని ఎయిర్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అంకుర్ గార్గ్ పేర్కొన్నారు. ప్రతి వారం 200 సర్వీసులతో తమ నెట్ వర్క్‌లో హైదరాబాద్ మూడో అతిపెద్ద కేంద్రంగా ఉన్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి నేరుగా 17 దేశీయ విమానాశ్రయాలకు, సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన ఎయిర్‌పోర్ట్‌లకు సర్వీసులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విజయవాడ నుంచి ఎయిర్ ఇండియా ఒక్కటే అంతర్జాతీయ సర్వీసులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి ప్రతి వారం 28 విమాన సర్వీసులను దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఎయిర్ ఇండియా నడుపుతోంది. ఇక దేశవ్యాప్తంగా ఈ శీతాకాల సీజన్‌లో ఎయిర్ ఇండియా 400 రోజువారీ విమాన సర్వీసులు నిర్వహించనున్నట్టు తెలిపింది. గతేడాది ఇదే సీజన్‌లో 325 రోజువారీ సర్వీసులు నిర్వహించింది.

## గృహ జ్యోతి పథకం సబ్సీడి రూ.180.62 కోట్ల విడుదల

మొదటి పేజీ తరువాయి

రూ.180.62 కోట్లను విడుదల చేస్తు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని టీజీ డిస్కంలకు అందించనున్నారు. గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుంది. నవంబర్ నెలకు సంబంధించి గృహాలకు నెలకు 200 యూనిట్ల "0" బిల్లులను ఇప్పటికే అధికారులు జారీ చేశారు. ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 50 లక్షల మంది గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. వీరికి ఇప్పటి వరకు 1200 కోట్ల మేర విద్యుత్ బిల్లుల ద్వారా రాయితీ లభించింది.

## దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో

మొదటి పేజీ తరువాయి

మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని ఇకపై డ్రైవర్లుగానూ తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**నిరసన తెలిపిన మహిళా ఉద్యోగులు**

కాగా దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపోను ప్రారంభించడం మంచిదే అయినా ప్రస్తుతం రవాణా రంగంలో పని చేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని అయినా ఒక్కోసారి సమయానికి పని ప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాశ్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్టిసి బస్సుల్లో "స్మార్ట్ టిమ్స్" మెషీన్స్



మొదటి పేజీ తరువాయి

జరుగుతుండడంతో 'స్మార్ట్ టిమ్స్' మెషీన్స్ కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మెషీన్లలో యూపీఐ యాప్‌ల నుంచి డబ్బులు చెల్లించవచ్చు. అలాగే క్రెడిట్, డెబిట్‌కార్డులను స్వైప్‌చేసే వెసులుబాటు కూడా ఉంటుంది. ప్రస్తుతం బండ్లగూడ, దిల్‌సుఖ్‌నగర్ డిపోల్లో అమలు చేస్తున్నారు. ఆ ప్రాంతాల్లో ఆశించిన ఫలితాలు వస్తుండడంతో దశలవారీగా గ్రేటర్‌లోని అన్ని డిపోల్లో ఇంప్లిమెంట్‌చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

**2,800 బస్సులు.. 3500 టిమ్స్**

ప్రస్తుతం గ్రేటర్‌పరిధిలో ఆర్టీసీ 2,800 బస్సులు నడుపుతోంది. ఒక్కో బస్సులో రోజుకు వెయ్యి నుంచి రెండువేల వరకు ప్యాసింజర్లు ప్రయాణిస్తున్నారు. వీరికి టికెట్లు ఇవ్వడానికి ఆర్టీసీ దాదాపు 3,500 టిమ్స్ కొనుగోలు చేసింది. ఒకసారి కొన్న మెషీన్ మూడేండ్ల పాటు సమస్యలు లేకుండా పని చేస్తుంది. కానీ, ప్రస్తుతం ఉన్న మెషీన్లు మూడేండ్లకు మించినవి కావడంతో మొరాయిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో మొరాయిస్తున్న మెషీన్ స్థానంలో మరొకటి తీసుకునేందుకు తిరిగి డిపోలకు వెళ్లాల్సి వస్తోందని కండక్టర్లు చెప్తున్నారు. దీంతో సంస్థ ఆదాయం తగ్గడంతో పాటు ప్రయాణికుల సమయం వృథా అవుతోంది.

**త్వరలో అందుబాటులోకి స్మార్ట్ టిమ్స్**

మొరాయిస్తున్న టిమ్స్ స్థానంలో త్వరలోనే 'స్మార్ట్ టిమ్స్'ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్టీసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. లేటెస్ట్ టెక్నాలజీతో పనిచేసే ఈ స్మార్ట్ టిమ్స్‌తో చాలా సులభంగా టికెట్లను జారీ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకూ ప్రతి బస్సులో డబ్బులు ఇస్తేనే టికెట్‌ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో చిల్లర కూడా పెద్ద సమస్యగా మారుతోంది. స్మార్ట్‌టిమ్స్ అందుబాటులోకి వస్తే డెబిట్‌కార్డు, పేటీఎం, గూగుల్‌పే, ఫోన్ పే ద్వారా కూడా చెల్లించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. దీనివల్ల చిల్లర సమస్య కూడా పరిష్కారమవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా బండ్లగూడ, దిల్‌సుఖ్‌నగర్ డిపోల పరిధిలో స్మార్ట్‌టిమ్స్‌తో టికెట్ల జారీ చేస్తున్నామని, దీనికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. త్వరలోనే గ్రేటర్‌లోని అన్ని డిపోల పరిధిలో అమలు చేస్తామన్నారు.

## గ్రూప్ -3 ఎగ్జామ్స్ కు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి



మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతను జిల్లా కలెక్టర్లు ఎస్పీలకు ప్రభుత్వం అప్పగించింది. గ్రూప్ 3 ఎగ్జామ్స్ మొత్తం మూడు పేపర్లు మూడు సెషన్స్‌లో జరుగుతాయి. ఆదివారం ( నవంబర్ 17) ఉదయం జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ, సోమవారం (నవంబర్ 18) ఉదయం ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్షను నిర్వహిస్తారు. గ్రూప్ 3 పరీక్షలు ఆఫ్‌లైన్ విధానంలో ఉంటాయి. ఒక్కో పేపరుకు 150 మార్కుల చొప్పున మొత్తం 450 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు. రాత పరీక్ష ఆధారంగానే ఎంపిక ఉంటుంది. ఇంటర్వ్యూ ఉండదు. రాత పరీక్షలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మూడు భాషల్లో నిర్వహిస్తారు.

**అభ్యర్థులకు ముఖ్య సూచనలు**

- నవంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరుగుతుంది.
- ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు.
- హాల్ టికెట్లు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. హాల్ టికెట్‌పై ఫొటో లేకపోతే.. దానిపై ఫొటో అంటించి గెజిటెడ్ ఆఫీసర్ సంతకం ధృవీకరించవలసి ఉంటుంది. ఇంకా పరీక్షా కేంద్రంలో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. మూడు పాస్ పోర్ట్ ఫోటోలను పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాలి.
- హాల్‌టికెట్లనే A4 పేపర్ పై డౌన్ లోడ్ చేసుకోవాలి.
- బ్లూ లేదా బ్లాక్ పెన్ తో పాటు హాల్ టికెట్,, ఒరిజినల్ గుర్తింపు కార్డు ( పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరుకార్డు, ఆధార్‌కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపుకార్డు, డ్రైవింగ్ లైసెన్సు ) తీసుకువెళ్లాలి.
- మొదటి పరీక్షకు తీసుకెళ్లిన హాల్‌టికెట్‌నే చివరి పరీక్ష వరకూ తీసుకెళ్లాలి. పరీక్షల అనంతరం హాల్‌టికెట్ కాపీని, ప్రశ్నాపత్రాలను భద్రంగా పెట్టుకోవాలి. ఉద్యోగంలో చేరే సమయంలో ఈ హాల్‌టికెట్ అవసరపడే అవకాశం ఉంది.
- ఎగ్జామ్ పేపర్లో అన్ని ప్రశ్నలు ప్రింట్ అయ్యాయో లేదో చూసుకోవాలి. ఆ తరువాతే పరీక్ష రాయడం మొదలు పెట్టాలి.
- తప్పుడు పత్రాలతో హాజరైనా ఒకరి బదులు మరొకరు హాజరైనా డిబార్‌తోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని టీజీపీఎస్సీ తెలిపింది.

## టెట్ అభ్యర్థులను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అలర్ట్

### ఈ నెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఎడిట్ అవకాశం

హైదరాబాద్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెట్ అభ్యర్థులను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అలర్ట్ చేసింది. దరఖాస్తుదారులు తమ అప్లికేషన్‌ను ఈ నెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. www.schooledu.telangana.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఎడిట్ చేసుకోవచ్చు. తదితర వివరాల కోసం 7032901383, 9000756178 నంబర్లను సంప్రదించొచ్చు. ఇక దరఖాస్తులకు చివరి తేదీ నవంబర్ 20. ఈ ఏడాది మేలో నిర్వహించిన టెట్‌కు హాజరై, అర్హత సాధించని వారికి ఉచితంగా దరఖాస్తు చేసుకునేందు వెసులుబాటును కల్పించింది. డిసెంబర్ 26 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశముండగా, 2025 జనవరి 1 నుంచి 20 వరకు టెట్ పరీక్ష లను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఫిబ్రవరి 5న టెట్ ఫలితాలను విడుదల చేస్తారు.

TS - TET

## పూర్తయిన చర్లపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల పనులు

మొదటి పేజీ తరువాయి

కలుపుతూ 5 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు, పార్శిల్ బుకింగ్ సౌకర్యాలు, అన్ని ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను కలిగి ఉంటుందని తెలిపారు. స్టేషన్ 25 జతల రైళ్లను నిర్వహించగలదని, మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు జోడించబడ్డాయని కిషన్ రెడ్డి వివరించారు. అటు హైదరాబాద్, సికింద్రాబాద్ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి కాచిగూడ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచామని తెలిపారు. స్టేషన్ ను పెరిగిన ఫుట్‌ఫాల్ కు అనుగుణంగా రూపొందించబడిన ఆధునిక వసతులతో అభివృద్ధి చేశామని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## అమవాస్య బాంబులు.. కార్తీక పౌర్ణమికి కూడా పేలుతలేవ్

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటి మీద ఈడీ దాడులు జరిగి 45 రోజులు అయ్యింది. ఈడీ కానీ బీజేపీ వాళ్లు కానీ ఇప్పటి వరకు ఒక్క ప్రకటన చేయటం లేదు. ప్రజలు ఆగం కావద్దు. ఎవరు ఎవరితో ఉన్నారో అర్థం చేసుకోవాలి. మాకు పదవులు, కొట్లాట, కేసులు కొత్తకాదు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. రేవంత్ రెడ్డితో మాకు గట్టు పంచాయితీ ఏమీ లేదు. కొడంగల్‌లో గిరిజనుల భూమి గుంజుకోవటంపై ప్రశ్నిస్తే ఆయనకు కోపం వస్తోంది. మూసీ కుంభకోణం గురించి ప్రశ్నిస్తే కోపం వస్తోంది. అర్హత లేని బావమరిది కంపెనీకి అమృత్ టెండర్లు కట్టబెట్టటంపై కోపం వస్తోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ గురించి అడిగితే సీఎంకు కోపం వస్తోంది అని కేటీఆర్ తెలిపారు. ఏదో కేసులు పెట్టి జైల్లో పెడితే ప్రశ్నించటం మానేస్తామని వాళ్లు అనుకుంటున్నారు. నేను జైలుకు పోతే వందలాది మంది కేసీఆర్, కేటీఆర్‌లు పుట్టుకొస్తారు. ఇప్పుడే పోరాటం మొదలైంది. మరో నాలుగేళ్లు ఈ కాంగ్రెస్‌తో పోరాటం చేయాల్సి ఉంది. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఎందుకు పార్టీ మారాడో ప్రజలు అడగాలి. అభివృద్ధి కోసం పోయిన అంటే కేసీఆర్ కన్నా రేవంత్ రెడ్డి ఏం అభివృద్ధి చేసిండో చెప్పామనాలి అని ప్రజలకు కేటీఆర్ సూచించారు. ఎమ్మెల్యేలను బీజేపీ వాళ్లు మేకలను కొన్నట్లు కొంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చెబుతున్నారు. ఖర్గేను తెలంగాణ రమ్మని చెబుతున్నా. ఇక్కడ మా మేకలు మీ మందలో తప్పిపోయాయి చూడాలని కోరుతున్నా. ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీలకు సిగ్గుందా? ఏ పార్టీలో ఉన్నారో చెప్పే దమ్ముందా? కేసీఆర్ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నిక రావటం ఖాయం. ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరటం ఖాయం. రాజేంద్రనగర్‌ను భవిష్యత్‌లో అద్భుతంగా ముందుకు తీసుకెళ్లే నాయకుడు కార్తీక్ రెడ్డి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మెట్రో రైలు సెకండ్ ఫేజ్లో మరో ముందడుగు

మొదటి పేజీ తరువాయి

కావాల్సిన భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. హైదరాబాద్ మెట్రో సంస్థ ఇప్పటికే భూసేకరణ కోసం నోటీసులు ఇచ్చింది. ఈ రూట్‌లో రోడ్డు విస్తరణ, స్టేషన్ల నిర్మాణానికి కీలకంగా మారిన ఆస్తుల సేకరణ కు సంబంధించిన డిక్లరేషన్ కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఆమోదం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన మెట్రో ఫేజ్ 2 కారిడార్ ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట మార్గంలో 200 ఆస్తులకు సంబంధించిన (100 %ూనూ, 100 =నూ%) డిక్లరేషన్ ఆమోదించారు. కొత్త సంవత్సరం జనవరిలో మెట్రో రైలు పనులు ప్రారంభం కానున్నాయి. మెట్రో రెండో దశ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ. 24.269 కోట్లు. అందులో 30 శాతం అంటే రూ.7313 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 18 శాతం అంటే రూ. 4,230 కోట్లు కేంద్ర ప్రభుత్వం వెచ్చించనుంది. 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుకునేలా ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసి ఆమోదం తెలిపింది. రెండో దశలో నిర్మించబోయే 76.4 కిలో మీటర్ల మార్గానికి రూ.24,269 కోట్లు కేటాయిస్తూ జీవో. 196 పేరుతో పరిపాలన అనుమతుల ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశలో ప్రభుత్వం ఐదు కొత్త కారిడార్‌లు ప్రతిపాదించింది. నాలుగో కారిడార్ నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు (36.8 కి.మీ) ఐదో కారిడార్ రాయదుర్గ్ టూ కోకాపేట్ నియోపొలిస్ వరకు (11.6 కి.మీ), ఆరో కారిడార్ ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు (7.5 కి.మీ), ఏడో కారిడార్ మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు (13.4 కి.మీ), ఎనిమిదో కారిడార్ ఎల్‌బీనగర్ టూ హయత్ నగర్ వరకు (7.1 కి.మీ.). ప్రస్తుతం మెట్రోలో రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ మెట్రో రైల్ అందుబాటులోకి వస్తే సిటీలో రోజుకు మరో 8 లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉంది.

## మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం చంద్రాపూర్ నియోజకవర్గం గుగూస్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ కాలరాశారని మండిపడ్డారు. షిండే అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తీవ్ర విమర్శలు చేశారు. చంద్రాపూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్‌ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్‌ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు. హైదరాబాద్‌లో మరో అన్నగా నేను ఉంటా అంటూ వెల్లడించారు.

**మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వాహనం తనిఖీ**

చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని మహారాష్ట్ర ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించబోతున్నట్లు సమాచారం. మహారాష్ట్రంలోని నయగావ్, భోకర్, షోలాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతుంది. దీంతో అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి.

## డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని కొట్టిచ్చినోన్ని వదిలే ప్రసక్తే లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్, నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆసియాలో భారత్ రారాజేనా

ఇక చైనా.. రాబోయే రోజుల్లో చప్పబడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందులో మైక్ వాల్ట్స్ ప్రభావం భారీగా ఉంటుందనడంలో సందేహం లేదు. ట్రంప్ అసలు లక్ష్యం 'అమెరికా ఫస్ట్' అనే విధానమే అయినప్పటికీ.. అది భారత్‌కు కలిసొస్తుంది. అటు నాటో దేశాలను హెచ్చరించినా.. ఇటు చైనాకు చెక్ పెట్టినా.. అది అటూ ఇటూ తిరిగి భారత్ మేలు కోసమే అనేటట్లు ఉంది.అమెరికా భద్రతా సలహాదారుగా మైక్ వాల్ట్స్ నియామకంతో చైనాకు చిక్కొచ్చినట్లే. అయితే, ఇది అమెరికాకు కూడా కీలకమైన అడుగేనని చెప్పాలి. ఎందుకంటే, అమెరికాతో పాటు పాశ్చాత్య దేశాలకు చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీతో ఎప్పటికైనా భారీ ముప్పు ఉంటుందనడంలో అనుమానం లేదు. అలాంటి పెద్ద ముప్పును పరిష్కరించడంలో రాబోయే ట్రంప్ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నది వాల్ట్స్ ఎంపికతతో స్పష్టమవుతోంది. అంతేగాక, ఇటీవల కాలంలో ఇండో ఫసిఫిక్ కారిడార్‌పై అమెరికా చాలా ఆశలు పెట్టుకుంది.ఎన్నికలకు ముందు నుండే దీనిపై ట్రంప్ కూడా సానుకూలంగానే ఉన్నారు. మైఖెల్ వాల్ట్స్‌తో పాటు మాజీ పెంటగాన్ వ్యూహకర్త మాథ్యూ క్రోనిగ్ కూడా అమెరికా తన వ్యూహాత్మక దృష్టిని యూరప్, మిడిల్ ఈస్ట్ నుండి ఇండో-పసిఫిక్‌కు మార్చాలని బలంగా వాదించారు. ఇందులో భాగంగా.. రాబోయే అమెరికా అధ్యక్షుడు, ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్‌లోని యుద్ధాలను త్వరగా ముగించేటట్లు చూడాలని.. దానికి అత్యవసర నిర్ణయాలు తీసుకోవలని వాల్ట్స్ వాదించారు. చివరకు అమెరికా వ్యూహాత్మక దృష్టిని చైనా కమ్యూనిస్ట్ పార్టీ నుండి వచ్చే పెద్ద ముప్పుపై కేంద్రీకరించాలని కూడా హెచ్చరించారు. చైనా దూకుడును ఎదుర్కోవడానికి అమెరికా సిద్ధంగా ఉండాలని వాల్ట్స్ పదే పదే గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా తైవాన్‌కు సంబంధించి యూఎస్ సైనిక పరంగా సిద్ధంగా ఉండాలని వాదిస్తున్నారు. చైనా నుండి అమెరికా మిత్ర దేశాలకు వచ్చే ముప్పును నివారించడానికి అమెరికా సైన్యాన్ని మరింత బలోపేతం చేయాలని కూడా చెబుతున్నారు. అయితే, ఇటీవల వాల్ట్స్ రాసిన ఎకనామిస్ట్ ఆర్టికల్‌లో, "తైవాన్‌పై చైనా దాడి చేస్తుందని జాగ్రత్త పడుతూనో.. లేదంటే , అది తైవాన్‌పై దాడి చేయకుండా ఆపడానికో అమెరికా సాయుధ దళాలను నిర్మించడం లేదని" కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా నిజంగా రక్షణ వ్యయాన్ని తగ్గించిందని వెల్లడించారు. ఇది పవర్ బ్యాలెన్స్ కోసం చైనాకు అనుకూలంగా మార్చడంలో భాగంగా జరుగుతుందని అన్నారు. అమెరికా చైనాకు చెక్ పెట్టేటట్లు రక్షణ వ్యయాన్ని పెంచాల్సిన అవసరాన్ని వాల్ట్స్ సూచించారు. అమెరికా సమగ్ర సైనిక సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అందుకే, రక్షణ వ్యయంలో గణనీయమైన పెరుగుదల అవసరమనీ.. యూఎస్ రక్షణ-పారిశ్రామిక పెట్టుబడులను పునరుద్ధరించాలని వాల్ట్స్ పిలుపునిచ్చారు. అయితే, యూఎస్-చైనా సంబంధాలు ఇప్పటికే దెబ్బతిన్నాయనడంలో సందేహం లేదు.కొన్నేళ్లుగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాలు.. సౌత్ చైనా సముద్రంలో సైనిక విన్యాసాలు.. వీటన్నిటితో పాటు ఇరు దేశాల మధ్య ఉన్న సైద్ధాంతిక ఘర్షణల మధ్య వాల్ట్స్ నియామకం జరిగింది. ఇది, చైనాకు ఒక విధంగా ట్రంప్ ఇచ్చిన షాక్ అనే చెప్పాలి. అదే సమయంలో ఇండో-ఫసిఫిక్‌లో అమెరికా బలాన్ని పెంచుకోవడం కూడా ఇందులో భాగంగానే చూడాలి. ఇక, భారత్‌తో సంబంధాల విషయంలో ట్రంప్‌తో పాటు వాల్ట్స్ కూడా తోడవ్వడం చైనాను అదుపులో పెట్టడానికి భారత్‌కు కలిసొస్తుందనే చెప్పాలి.ఇక, ట్రంప్ పాలనలో వాల్ట్స్ కీలక బాధ్యతను తీసుకోవడం చైనా విషయంలో కఠినమైన విధానాన్ని సూచించడమే కాకుండా భారత్-అమెరికా సంబంధాలు మరింత బలంగా మారతాయనడానికి సూచనగా ఉన్నాయి. ట్రంప్ తీసుకున్న నిర్ణయం వెనుక ఎలాంటి కారణం ఉన్నప్పటికీ ఇది భారత్‌కు కలిసొచ్చే అంశం. ఇప్పటికే చైనాతో ఉన్న సంక్లిష్టమైన సంబంధాలు.. దూకుడు తగ్గించడానికి భారత్‌కు అవకాశం దొరికినట్లు అవుతుంది. వాల్ట్స్ భద్రతా సలహాదారు అయినప్పటికీ.. వ్యాపారాల్లో, మిలటరీ వాణిజ్యంలో చైనాపై పడే భారం.. భారత్‌కు బలంగా మారుతుంది. ఇందులో వాల్ట్స్ సహకారం కీలకంగా ఉంటుంది.వాల్ట్స్ నియామకం భారతదేశంపై సానుకూల ప్రభావాలను చూపిస్తుంది. అమెరికన్ కాంగ్రెస్‌లో ఇండియా కాకస్ కో-ఛైర్‌గా ఉన్నప్పుడు కూడా వాల్ట్స్ యూఎస్-భారత్ సంబంధాలకు మద్దతు ఇచ్చే విధానాలను సమర్థించాడు. కనుక, అటు చైనా వైఖరి పరంగా, ఇటు భారత్ విషయంలో వాల్ట్స్ ప్రమేయం భారత్‌కు బాగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా, చైనా వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి చేసే దుడుకు చర్యలపై ప్రభావం చూపిస్తుంది. ఇప్పటికే, అమెరికాతో బలమైన రక్షణ, వ్యూహాత్మక సహకారాన్ని కోరుతున్న భారత్.. ఇకపై ఇండో-పసిఫిక్ కూటమిలో వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తించే అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ సాయంతో తన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. విదేశాంగ విధానంలో చాలా అనుభవం ఉన్న సైనిక అధికారిగా వాల్ట్స్ తీసుకునే నిర్ణయాలు అమెరికా దౌత్య విధానాలను మరింత కఠినంగా మారుస్తాయని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా,వాల్ట్స్ సూచనలతో అమెరికా వ్యూహాత్మక పోటీకి ప్రాధాన్యతనిస్తుందని చెబుతున్నారు. ఇందులో మొదటిగా ప్రభావి తమయ్యే దేశం కూడా చైనా. అందులోనూ, అమెరికాతో రాజీపడని బలమైన దేశం చైనా. అందుకే, భారతదేశం అమెరికాతో భాగస్వా మ్యాన్ని పెంచుకోవాలన్నా.. చైనాతో ఉన్న బెదిరింపులను తిప్పికొట్టా లన్నా.. అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకోవ డానికి ఇది ఒక అవకాశంగా భారత్ భావించాలి. దక్షిణ చైనా సముద్రంలో బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ అయినా.. చైనా సైనిక విన్యాసాలైనా.. చైనా తన ప్రాంతీయ కార్యక్రమాలను రెట్టింపు చేయాలని ప్రయత్నించినప్పటికీ.. వాల్ట్స్ భద్రతా సలహాదారుగా ఉన్న సమయంలో.. ఇండో-ఫసిఫిక్ కేంద్రంగా, భారత్-యుఎస్ భాగస్వామ్యం చైనాకు చెక్ పెడుతుంది. ఇండో-పసిఫిక్‌లో సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే వ్యూహాలను రూపొందిం చడంపై వాల్ట్స్ సూచనలతో ట్రంప్ దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది.

# గ్రూప్ 3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలలో 3707 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 05, స్పెషల్ స్క్వాడ్ 02, రూట్ ఆఫీసర్స్ 06, జాయింట్ రూట్ ఆఫీసర్స్ 06, చీఫ్ సూపరిన్టెండెంట్లు 17, పరిశీలకులు 17, శాఖ అధికారులు 17, అభ్యర్థుల గుర్తింపు, హాల్ టికెట్ తనిఖీ అధికారులు 35 మందిని నియమించినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు టిజిపిఎస్సి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఉద్యోగ సాధనకు చాలా కష్ట పడి సన్నద్ధం అయ్యారని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా పరిక్ష వ్రాయాలని సూచించారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్ నింపుటలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 17వ తేదీ ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటల సమయం దాటితే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని, గేట్లు మూసేయ్యాలని తెలిపారు. 18వ తేదీ పరీక్షకు 8.30 నుండి పరీక్షా కేంద్రాల లోకి అభ్యర్థులకు అనుమతిస్తారని, 9.30 గంటల తదుపరి గేట్లు మూసే య్యాలని ఆదేశించారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని తెలిపారు. అభ్యర్థులు బయోమెట్రిక్ హాజరు ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

## జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లిలో శనివారం పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులకు దేశాభివృద్ధిలో - గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై, కళాశాలల విద్యార్థులకు నిరుద్యోగం- ఉపాధి కల్పన అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. గ్రంథాలయాలలో వివిధ రకాల పుస్తకాలు ఉంటాయని, కనుక ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ఒక గంట గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేసి ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకున్నట్లయితే ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. తరగతి పుస్తకాలే కాకుండా గ్రంథాలయంలో జ్ఞానాన్ని అందించుటకు రకరకాల పుస్తకాలు ఉన్నాయని గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం చేసినట్లయితే జీవితంలో మనం ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పడవచ్చు అన్నారు. పుస్తక పఠనంతో పాటు దినపత్రికలు కూడా చదివితే సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలన్నీ కూడా అర్థం చేసుకుంటూ చెడు మార్గంలో నడవకుండా సన్మార్గంలో ముందుకు సాగవచ్చు అని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిరోజు గ్రంథాలయాలను సందర్శించి ఒక గంట పుస్తక పఠనం చేయుటకు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వీరభద్రయ్య, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు రహీంపాషా ,శేఖర్, క్రాంతి కుమార్, కల్పన ,మరియు గ్రంథాలయ సిబ్బంది టీ.చంద్రమౌళి, ఈ. శారద, పి. రవీందర్, బి. రాకేష్, కె.మంజుల,పాఠకులు తదితరులు పాల్గొన్నారు

# టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారన, 750 మంది బపురుషులు, 1422 మహిళలు మరియు ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి కూడా పరీక్షకు హాజరవుతున్నారు. పరీక్షలు పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్, రీజినల్ కోఆర్డినేటర్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపర్డెంటెంట్లు, అబ్జర్వర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, ఫ్రెస్కింగ్ స్టాఫ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమైనది. దీనితోపాటు జిల్లా కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్లును ఏర్పాటు చేయడమైనది. పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుంది. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు ఆభరణాలు, షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. మూడు పేపర్లు గల ఈ పరీక్ష 17వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 వరకు మొదటి పేపర్ మరియు మధ్యాహ్నము 3.00 నుండి 5.30 మధ్యాహ్నం రెండవ పేపర్ ఉంటుంది. 18వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 మధ్యాహ్నం మోడల్ పేపర్ ఉంటుంది. అభ్యర్థులు ఉదయం పేపర్ కు 8.30 నుండి 9.30 మధ్యన మరియు మధ్యాహ్నం పేపర్1.30 నుండి 2.30 మధ్యన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడును. ఎట్టి పరిస్థితుల్లో ఉదయము 9.30 తర్వాత మధ్యాహ్నము 2.30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదు. అభ్యర్థులు దీనిని గమనించి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అంతే కాకుండా, పరీక్షా కేంద్రాలలో తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. పరిక్ష సమయం నకు హాజరగుటకు ప్రత్యేకంగా హనుమకొండ నుండి 4, ఏటూరు నాగారం నుండి 4 బస్సులు అదనంగా నడపాలి RTC అధికారులను సూచించారు. అదేవిధంగా పోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ విధిస్తూ మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శనివారం పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని,మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తోట శ్రీధర్ ని పరామర్శించిన గ్రంధాలయ మాజీ చైర్మన్



ములుగు, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): శనివారం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన తోట శ్రీధర్ పై వేడి నీళ్లు పడి చర్మం కాలిపోవడం వల్లన ములుగు ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు వారిని కలిసి విషయం తెలుసుకొని డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు అనంతరం శ్రీధర్ ని ధైర్యంగా ఉండాలని సూచించారు.

# గ్రామంలో 56 వేల రూ. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



పెద్దమందడి, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వల గ్రామంలో శనివారం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా కొత్తగొల్ల సుజాత పెద్ద ఆశన్న యాదవ్ లకు యాభై ఆరు- వేల రూపాయల, సీఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు..ఈ కార్యక్రమంలో, మాలపల్లి చంద్రారెడ్డి,బాల్ రెడ్డి,పెద్ద గౌని చంద్ర రెడ్డి,కురుమూర్తి, కొత్తగొల్ల నడిపి కథల్, పిచ్చిగుంట్ల బాలస్వామి, పెద్ద ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 18 నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన, గ్రూప్ 3, పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో ఆయా కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు విధులు నిర్వర్తిస్తున్నందున తేది 18.11.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్నీ గమనించాలని కలెక్టర్ కోరారు.

# పెబ్బేరు నుంచి శబరిమలైకు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర



పెబ్బేరు, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): కార్తీక మాసం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ వేసుకుని అయ్యప్ప స్వామి దర్శనం కోసం వివిధ మార్గాలలో ఆ స్వామిని దర్శించుకుంటారు అలాగే ఈ సంవత్సరం పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి ఏడు మంది స్వాములు పెబ్బేరు నుంచి శబరిమలై కి మహాపాదయాత్రగా బయలుదేరారు వీరి యాత్ర పెబ్బేరు నుంచి శబరిమలై కి వెళ్లడానికి 30 రోజులు కాళ్లకు చెప్పులు లేకుండా అయ్యప్ప స్వామి నామస్మరణంతో శరణు ఘోషలతో జపిస్తూ శబరిమలై వెళ్తారని పాదయాత్ర స్వాములు తెలియజేశారు.

# కొత్త చట్టాలు కేసుల పరిశోధనలో తీసుకోవాల్సిన చర్యలపై వివరణ

కంఠేశ్వర్ :తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి. వైజయంతి నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ యం.డి. రహిమోద్దిన్ ఉమ్మడి జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త న్యాయ చట్టాలు భారతీయ న్యాయ స్మత్ 2023, భారతీయ నాగరిక్ సురక్షా సన్హిత్ 2023, భారతీయ సాక్ష అధినియం 2023 లపై కేసుల పరిశోధనలో తీసుకొనే జాగ్రత్తల గురించి యం.డి. రహిమోద్దిన్, ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ క్లుప్తంగా అవగాహన కల్పించారు.

# "సమాజ సేవ" శిక్ష ఏ నేరాల్లో విధిస్తారు..?

కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రవేశపెట్టిన నూతన నేర చట్టాలలో కొత్తగా "సమాజ సేవ" అనే శిక్షను తీసుకువచ్చింది, ఈ శిక్షను BNS-4(F) ద్వారా ప్రవేశ పెట్టింది. ఈ నేరం ప్రవేశపెట్టడానికి మూల కారణం 2012వ సంవత్సరంలో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్-142 ఉపయోగించి "స్టేట్ త్రు పి ఎస్ లోది కాలనీ. న్యూ ఢిల్లీ వెర్సస్ సంజీవ్ నంద -2012"(హిట్ అండ్ రన్) కేసులో సుప్రీంకోర్టు తీర్పులో మొదటిసారిగా సమాజ సేవ అనే శిక్షను నేరస్థుడికి విధించింది, అందులో భాగంగా నేరస్తుడికి కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నిర్దేశించిన సమాజ సేవ ను రెండు సంవత్సరాలు చేయాల్సిందిగా, చేయని యెడల ఒక సంవత్సరం జైలు శిక్ష అమలు చేయవలసిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది.

భారతీయ న్యాయ సంహిత (BNS)లో ఎక్కడ 'సమాజ సేవ' అనే నేరాన్ని నిర్వచించలేదు, కానీ ఏ కోర్టులు , ఏ నేరాలకు విధించవచ్చు అనేది మాత్రం BNS,BNSS లలో తెలియజేసింది. అందులో భాగంగా ఆరు రకాల నేరాలకు ఈ శిక్షను కోర్టులు విధిస్తాయి.

1. BNS సెక్షన్ 202 ప్రకారం ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి చట్టవిరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తే ఒక సంవత్సరం వరకు సాధారణ జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండింటితో శిక్షించబడతారు. లేదా సమాజ సేవతో శిక్షింపబడతారు.

2. BNS సెక్షన్ 209 ప్రకారం BNS సెక్షన్ 84 కింద ప్రకటనకు ప్రతిస్పందనగా కనిపించకపోవడం, BNS సెక్షన్ 84లోని సబ్-సెక్షన్ (1) కింద ప్రచురించబడిన ప్రకటన ద్వారా కాని, నిర్దేశిత స్థలంలో మరియు అవసరమైన సమయానికి హాజరుకాని వ్యక్తికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, లేదా జరిమానాతో, లేదా రెండింటితో లేదా సమాజ సేవతో శిక్షించబడతారు.

3. BNS సెక్షన్ 226 ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగిని తన అధికారిక విధిని నిర్వర్తించకుండా బలవంతం చేయడం లేదా నిరోధించాలనే ఉద్దేశ్యంతో ఆత్మహత్యకు ప్రయత్నించే వ్యక్తికి సాధారణ జైలు శిక్ష ఒక సంవత్సరం విధించబడుతుంది, లేదా జరిమానా లేదా రెండింటితో లేదా సమాజ సేవతో శిక్షించబడతారు.

4. BNS సెక్షన్ 303(2) ఎవరైనా దొంగతనం చేసినట్లయితే, దొంగిలించబడిన సొమ్ము విలువ ఐదు వేల రూపాయల కంటే తక్కువ ఉన్న దొంగతనం కేసుల్లో మరియు ఒక వ్యక్తి మొదటిసారి దోషిగా నిర్ధారించబడినప్పుడు,



సమాజ సేవ శిక్ష ద్వారా శిక్షించబడతారు.

5. BNS సెక్షన్ 355 ఎవరైనా మత్తు పదార్థాలు సేవించి బహిరంగ ప్రదేశంలో లేదా ఏ ప్రదేశంలోనైనా ప్రవేశించడం ఇతరులకు చికాకు/ఇబ్బంది కలిగించినట్లయితే ఇరవై నాలుగు గంటల సాధారణ జైలు శిక్ష లేదా వెయ్యి రూపాయల వరకు జరిమానా లేదా రెండూ లేదా సమాజ సేవతో శిక్షించబడుతారు.

6. BNS సెక్షన్ 356(2) ఎవరైతే మరొకరి పరువు ప్రతిష్టలకు బంగం కలిగిస్తారో వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లేదా జరిమానా,లేదా రెండింటితో లేదా సమాజ సేవతో శిక్షించబడుతారు.

ఈ శిక్షలు అన్నియు BNS సెక్షన్ 23(2) ప్రకారం మొదటి శ్రేణి ట్రయల్ కోర్టు,23(3) ప్రకారం రెండవ శ్రేణి ట్రయల్ కోర్టులు విధిస్తాయి. ఒకవేళ నేరస్తుడు కోర్టు విధించిన శిక్షను పాటించకపోతే/దిక్కరిస్తే BNS సెక్షన్ 8 సబ్ సెక్షన్(5)(ఏ/బి/సి) నిబంధనల ప్రకారం 2నెలలు/4నెలలు/1 సంవత్సరం జైలు శిక్ష విధించబడుతుంది. అదే విధంగా జువైన జస్టిస్ యాక్ట్ -2015 లో సెక్షన్ 18(సి) నేరం చేసిన పిల్లలు ఒక సంస్థ లేదా నిర్దేశిత వ్యక్తి, వ్యక్తులు లేదా బోర్డు గుర్తించిన వ్యక్తుల సమూహం యొక్క పర్యవేక్షణలో కమ్యూనిటీ సేవను నిర్వహించమని పిల్లలను ఆదేశిస్తుంది.



వ్యాసకర్త
రాజేందర్ యాదవ్ బండి
న్యాయవాది(M.A.MCJ LLB)
9704044185

# అలంకారప్రాయంగా ఐకేపి సెంటర్

**- టెంటు ప్లెక్సీలు తప్ప వడ్లు లేవు...!**
**- వడ్లు లేక వెల వెల బోతున్న ఐ కే పి సెంటర్లు**
**- నెల రోజులైనా ఒక్క బస్తా వడ్లు కొనని ఐకేపిలు**
**- రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం**

పాలకవీడు, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని 22 గ్రామ పంచాయితీలలోని వడ్లు కొనుగోలు చేయడానికి గాను పాలక వీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో ఐకేపి సెంటర్లను అక్టోబర్ 17న స్థానిక ఎమ్మార్వో కమలహాసన్, ఎంపిడిఓ లక్ష్మి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు, ఓపెనింగ్ చేయటం జరిగింది. ఐ కే పి కేంద్రం ఓపెనింగ్ చేసి నవంబర్ 16కి నెల రోజులు అవుతున్నా ఇంత వరకు ఒక్క బస్తా వడ్లు కొన్న దాఖలాలు లేవు సరికాదా, అక్కడ కనీస అవసరాలకు మంచి నీళ్లు,దాన్యం నింపే సంచులు,వడ్లు పోయటానికి విశాలమైన స్థలం, హమాలీలు, కాటా వేసే వస్తువులు ఇవేమి లేకపోవటం గమనార్హం, ఇవేమి లేకపోవటం చూసిన ప్రజలు ఆ ఇదంతా పేపర్ ప్రకటల కోసం చేశారు కానీ వడ్లు కొనటానికి కాదులే అని ప్రజలు అనుకొంటున్నారు. ఐ కే పి సెంటర్ పెట్టిన దగ్గర నుండి ఒక్క బస్తా వడ్లు కొనక పోవటం పై అధికారుల, ఐ కే పి నిర్వాహకుల బాధ్యత ఏ మేరకు నిర్వహిస్తున్నారో తేట తెల్లం అవుతున్నది అని ప్రజలు అంటున్నారు.ఇంతవరకు ఏ ఒక్కరూ ధాన్యాన్ని తీసుకురాలేదంటే అధికారులు ఏ విదంగా అవగాహనా కల్పిస్తున్నారో అని మండల ప్రజలు అంటున్నారు. పలువురు రైతులు కేంద్రాలను సందర్శిస్తూ నిర్వాహకులు చెబుతున్న నిబంధనలు విని నిరుత్సాహపడుతున్నారు. ఇంత హైరానా ఎందుకుపడాలంటూ దళారులను ఆశ్రయిస్తున్నారు.



దళారులు పొలాల వద్దనే కొనుగోలు చేస్తున్నారు. పచ్చిగా ఉన్న గింజల్ని సైతం క్వింటాలుకు రూ.2వేలు పైగా కొంటున్నారని పలువురు రైతులు అంటున్నారు. ఆరిన వాటిని రూ.2,400 పైనే వరకు తీసుకుంటున్నారు. డబ్బుల్ని వెంటనే ఇస్తుండటంతో రైతులు అటువైపే మొగ్గుచూపుతున్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిన అధికారులు రైతులకు అవగాహనా కల్పించడంలో విఫలం అవడం, రైతులకు పూర్తి భరోసా కల్పించడం లేదంటూ పలువురు అంటున్నారు. నిబంధనల్ని సడలిస్తేనే ధాన్యం వచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమవుతోంది. ఈ విషయంపై మండల ఎమ్మార్వో ని వివరణ అడగగా ఐకేపి సెంటర్ వల్ల ప్రయోజనాలు, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ల గురించి మేము రైతులకు అవగాహన కల్పిస్తున్నాం కానీ రైతులు రెండు మూడు రోజులు వడ్లను అరబెట్టుటకు సుముకుత చూపడం లేదు.డైరెక్ట్ గా మిల్లులకే అమ్ముతున్నారు. మా వంతు మేము జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం రైతులు ఐకేపి సెంటర్ లకు వచ్చేలా ప్రయత్నిస్తున్నాం. రైతులు దళారుల మాటలకూ మోసపోకుండా ఐకేపి సెంటర్ లు వినియోగించుకోవాలి కోరుతున్నాం అని మండల ఎమ్మార్వో తెలిపారు.

# పకడ్బందీగా గ్రూప్ - 3 పరిక్ష నిర్వహించాలి

**జిల్లా అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి**

హనుమకొండ జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 17, 18 న జరిగే గ్రూప్ -3 పరిక్ష కేంద్రాల చీఫ్ సూపెరెండెంట్లు ,రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో తమకు కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విధ్యత్ , మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్‌లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాలన్నారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా మరియు ఏ




ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రంలో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరి అయిన సమయంలో బయొ మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై-అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఎ. ఓ. గౌరీ శంకర్ సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరిక్ష నిర్వహణకు సర్వం సిద్ధం

**- జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలు**
**- జిల్లావ్యాప్తంగా పరీక్షలకు హాజరుకానున్న (7592) అభ్యర్థులు**
**- చీఫ్ సూపర్డెంట్లు (21) రూట్ ఆఫీసర్స్ (6) జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు (24)**
**- ఫ్లయింగ్ స్క్వాడ్స్ (10) ఐడెంటిఫికేషన్ అధికారులు (86)**
**- పరీక్షలు జరిగే పాఠశాలలు, కాలేజీలకు లోకల్ హాలిడే**
**- కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 17,18 న జరిగే గ్రూప్ -3, పరిక్ష కేంద్రాల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపెరెండెంట్లు, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విధ్యత్, మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్‌లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాలన్నారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా మరియు ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించ కుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రంలో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరిఅయిన సమయంలో బయొ మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై-అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.బలరాం నాయక్, ఆర్‌డిఓ కృష్ణవేణి, గ్రూప్ 3, ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్స్ భద్రకాళి, బాలకృష్ణ, టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు, లోకల్ రూట్, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం

**- నూతన క్రీడ ప్రాంగణ ప్రహరీ గోడ పనులకు భూమి పూజ**
**- మూలమల గ్రామా అభివృద్ధికి సహకరిస్తా**
**- మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ**



ఆత్మకూర్, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో గ్రామ పెద్దలు దేశాయి సరళ దేవి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల కోసం స్థలం ఇచ్చి గ్రౌండ్ నిర్మిస్తున్న పద్మజా రెడ్డి కృషిని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ అభినందించారు. అనంతరం ఆమె క్రీడా ప్రాంగణంలో నూతన కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో క్రీడాకారుల అభివృద్ధికి ప్రోత్సహిం చేందుకు పద్మజా రెడ్డి ముందుకు రావడం అభినందనీ యమని ఎంపీ నిధులనుంచి ప్రహరీ గోడ నిర్మాణ కోసం పది లక్షల రూపాయలు విరాళాలు అందించారు మును ముందు ఏ అవసరం వచ్చినా సహాయం చేస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చారు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కేలో ఇండియా స్కీం తీసుకొచ్చిందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. మూలమల్ల గ్రామ ప్రజలు నాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని పీఎం ఆవాస్ యోజన కింద మూలమలలో అర్హులైన అందరికీ ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.



**బిజెపి జెండా ఆవిష్కరణ**

మూలమల్ల గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జెండా కట్ట వద్ద బిజెపి జెండాను మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ మేము గతంలోనే చెప్పాము కాంగ్రెస్కి ఓటు వేస్తే నష్టపోతారని ఆ విషయం ఇప్పుడిప్పుడే ప్రజలకు అర్థమవుతుందని గత బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అపోలో గొప్పగా మార్చిందని చెప్పినా ప్రజలు నమ్మలేదని ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక హైడ్రా పేరుతో హైదరాబాదులో పేదల ఇండ్లను కులుస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి విఫలమైందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదు 42 లక్షల మందికి అన్నార కేవలం 22,000 మందికి రుణమాఫీ చేశారు మహిళలకు గృహలక్ష్మి మహాలక్ష్మి కళ్యాణ లక్ష్మి అన్నారు ఒక నేటికి ఏ లక్ష్మీ లేదు నిరుద్యోగుల భృతి ఇవ్వలేదు కాలేజీ పిల్లలకు స్కూటీలు లేవు రైతులకు 500 బోనస్ అని చెప్పి మోసం చేశారు పండించిన ప్రతి గింజలు కొనడం లేదు వారు చెప్పిన 500 బోనస్ రాలేదు ఇక్కడ ఏ ఒక్క హామీ చేయలేని రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పోయి కోతలు కోస్తున్నారని సిగ్గులేకుండా తెలంగాణలో బ్రహ్మాండంగా అన్ని పథకాలు అమలు అవుతాయని చెబుతున్నారు ఈ కాంగ్రెస్ పాలనపై ఆమె విరుచుకుపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేశాయి పద్మజా రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు భగవంతు రెడ్డి మెరువ రాజు,క్యామ భాస్కర్,అనిల్ కుమార్ గౌడ్,అశ్విన్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**- గ్రూప్-3 పరీక్షకు 16 కేంద్రాల్లో 5446 మంది అభ్యర్థులు**
**- గ్రూప్-3 పరీక్ష కేంద్రం పర్యవేక్షణ**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): శనివారం, జిల్లా కేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, తదితరాల విషయాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి, బెంచీలపై అతికించిన హాల్ టికెట్ ల నంబర్ లను అత్యంత జాగ్రత్తగా, సరైన విధంగా ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ నెల 17, 18వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం (5446) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు**

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-3 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 9052308621 నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్ సి నర్సయ్య,బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, హౌసింగ్ ఈఈ దామోదర రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుంది

**- ఈ సృజన జీవితాలను మలుపు తిప్పుతుంది**
**- నేటి సౌకర్యాలు భేష్ : అధ్యాపకురాలు వనజ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఒకే వేదికపై ఇంతమంది చిన్నారుల సృజనాత్మకతను కల్లారా చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుందని. ఈ సృజనకు పదును పెడితే జీవితాలు ఉన్నత స్థాయికి చేరుతాయని రామచంద్ర పీజీ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు కే వనజ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ, మా చిన్ననాటి రోజుల్లో చదువుకోటానికి సౌకర్యాలు అతి తక్కువగా ఉండేవని, పెరిగాయని చెప్పారు . విద్యార్థులంతా అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని చక్కటి చదువులు




కొనసాగించాలని చెప్పారు. బ్రతుకు గమనాన్ని మార్పు చేసే శక్తి కేవలం ఒక చదువుకు మాత్రమే ఉందని, పేదవాని పిల్లలు కూడా గొప్పవారిగా తయారు చేసే ఏకైక సాధనం చదువు ఒక్కటే అని చెప్పారు. ఇలాంటి గ్రంథాలయాల ద్వారా చదువుకునేందుకు అవకాశాలు దొరుకుతున్నాయని, తలదించి పుస్తకాన్ని చదివితే అదే పుస్తకం నిన్ను తల ఎత్తుకునేలా చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇలాంటి కార్యక్రమాలకు వచ్చి చిన్నపిల్లలతో గడపటం తనకెంతో ఆనందాన్ని ఇస్తుందని, చాలాకాలం తర్వాత తన బాల్యం గుర్తుకు వచ్చి మనసు నిండుగా సంతోషం అనిపిస్తుందని అన్నారు. అనంతరం జూనియర్స్ సీనియర్స్ విభాగానికి దేశభక్తి గీతాల ఆలాపన, పర్యావరణ పరిరక్షణ, సెల్ఫోన్ లాభనష్టాలు అనే అంశంపై వకృత్వపు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, గ్రంథ పాలకులు మధు బాబు, నాగన్న, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**మండల గౌడ సంఘం ప్రభుత్వనికి విజ్ఞప్తి**

పెబ్బేరు, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం. కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ నిర్మించారని అన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వృత్తి



చేసే వారందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్సిగ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు వజగౌని ఉమేష్ గౌడ్, కోశాధికారి రంగస్వామి గౌడ్, బాలరాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు

# అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద సమర్పణ





నేరేడుచర్ల, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): నేరేడు చెర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఎంతో నిష్టతో నియమ నిబం నిబంధనలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదరించిన స్వాములకు కార్తీక మాసం శనివారం సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సరికొప్పుల నాగేశ్వరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా కార్తీక మాస సమయంలో చతుర్మాస దీక్షలో ఉంటారు కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు. ఈ కార్తీకమాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ ఈ నలబై ఒక్క రోజుల దీక్ష చేపడతారు, అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది కఠినమైనది అయ్యప్ప స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కర్ని నమస్కరిస్తూ, ఈ దీక్ష చేపట్టిన వారు భక్తిశ్రద్ధలతో, ఎదుటి వారి పై గౌరవంతో వెలుగుతారని దీక్ష ఎంతో విశ్వసనీయమైందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజి, కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అ నంతు నాగరాజు బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా మూడు మహాసభ జయప్రదం చేయండి

నేరేడుచర్ల, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): నెల 29 30 డిసెంబర్ 1 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు. శనివారం మండలంలోని పెంచికల్ దిన్న గ్రామంలోని హరి బండి ఓంకార్ భవన్ వద్ద జిల్లా మహాసభల పోస్టర్ల



ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 29న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ జరగనుందని ఇట్టి బహిరంగ సభకు కేంద్ర నాయకత్వం హాజరవుతున్నందున ఈ ప్రాంత రైతులు రైతు కూలీలు కార్మికులు కర్షకులు మేధావులు సబ్బండ వర్గాల ప్రజలు హాజరై బహిరంగం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు గ్రామ శాఖ కార్యదర్శి అల్వాల శ్రీధర్ పాలకూరి రాములమ్మ అరి బండి ప్రసాద్ రావు ఎల్లబోయిన గంగమ్మ చావ సీతారాములు పగిడి వీరయ్య పెండెం సైదులు కుక్కల రామారావు సిరికొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు

హనుమకొండ జిల్లా, నవంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, దివాకరా టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలు దేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి



చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 నిర్వహణకు సర్వం సిద్ధం

**- ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ**
**- రేపటినుంచి రాతపరీక్షలు**
**- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేత**
**- ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులకు అనుమతి**

హైదరాబాద్: రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఆది, సోమవారాల్లో రాతపరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సర్వంసిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆదివారం రెండు విడతల్లో ఉదయం, మధ్యాహ్నం, సోమవారం ఒకే విడత ఉదయం మాత్రమే రాతపరీక్షలను టీజీపీఎస్సీ నిర్వహించనుంది. ఈనెల పదో తేదీ నుంచి టీజీపీఎస్సీ వెబ్సైట్ ద్వారా హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆదివారం ఉదయం మొదటి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారి కోసం 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రూప్-3లో మొత్తం మూడు పేపర్లున్నాయి.
ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీఎస్ పేపర్, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం ఉదయం విడతలో ఎకానమి, డెవలప్మెంట్ పేపర్కు పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహిస్తుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మొదటి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. రెండో విడత మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండబోదు. మొదటి రోజు తెచ్చిన హాల్టికెట్ను మిగతా రోజు జరిగే పరీక్షకు కూడా తేవాలని అధికారులు సూచించారు. హాల్టికెట్లో ఉన్న నిబంధనలను పాటించాలని కోరారు. సాంకేతికంగా ఏమైనా సమస్యలుంటే టీజీపీఎస్సీ హెల్ప్డెస్క్ 040-23542185, 040-23542187 నెంబర్లతో పాటు çwŸ¼eçopdŸesÁdŸ@sÁpsÁwŸ.çdŸïo.in మెయిల్ను సంప్రదించాలని సూచించారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం

**- కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం**
**- 21 నుంచి లోకమంథన్ భాగ్యనగర్ -2024**
**- అందులో గిరిజన కళాకారులు కళా, చేతివృత్తి ప్రదర్శనలు : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**



హైదరాబాద్: దేశంలో కులాలు, భాష పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. లోకమంథన్ భాగ్యనగర్-2024 కార్యక్రమం ఈ నెల 21న శిల్పారామంలో ప్రారంభమవుతుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో నిర్వహించడం ఇదే తొలిసారి అని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో ఆయన మీడియాతో మాట్లాడారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ ఈమూడు కలిస్తేనే భారతవాసీ అన్నారు. సరైన సమయంలో రాజకీయాలకతీతంగా జాతీయ భావజాలంతో లోకమంథన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా జరగడం గొప్ప విషయమని చెప్పారు. ఆ కార్యక్రమంలో వెయ్యిమందికిపైగా గిరిజన కళాకారులు పాల్గొని తమ చేతివృత్తులు, కళారూపాలను ప్రదర్శిస్తారనీ, స్టాల్స్‌లో ప్రజలకు తమ నైపుణ్యాలను వివరిస్తారని తెలిపారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, సమస్యల మీద చర్చ జరపడం, ప్రపంచంలోని సమస్యల పరిష్కారం కోసం ఆలోచనా విధానాన్ని ఏర్పాటు చేసుకోవడం, దానికి కావాల్సిన వ్యవస్థను నిర్మాణ చేసుకోవడం అనే అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయని చెప్పారు. 21న తేదీన స్టాల్స్, ఎగ్జిబిషన్స్, రిజిస్ట్రేషన్ ఉంటుందనీ, ఆ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. 22న ద్రౌపది ముర్ము చేతుల మీదుగా లోక్‌మంథన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

# తెలంగాణలో హడలెత్తిస్తున్న డిజిటల్ అరెస్ట్

హైదరాబాద్: టెక్నాలజీ రాకెట్ వేగంతో దూసుకుపోతున్న ఈ రోజుల్లో అంతే స్థాయిలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి.. ఒక్కసారి డిజిటల్ అరెస్ట్ అయితే ఏం జరుగుతుంది. ఎలా బయటపడాలి అనే అవగాహన అతి తక్కవ మందికి మాత్రమే ఉంది. దీంతో లక్షలాది రూపాయలు మోసపోవడమే కాదు ఒక్కోసారి ప్రాణాలు కోల్పుతున్న ఘటనలు కూడా ఉన్నాయి. మీ ఫోన్‌కు ఓ తెలియని నెంబర్ నుంచి కాల్ వస్తుంది. కాల్ లిఫ్ట్ చేసిన వెంటనే అవతలి వ్యక్తి మీతో మాట్లడుతూ.. మీ పేరుతో ముంబై ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు ఓ పార్సిల్ బుక్ అయిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని చెప్తారు. ఇలా ఎప్పటి నుంచి డ్రగ్స్ పంపుతున్నా రంటూ భయపెట్టే ప్రయత్నం చేస్తారు. అలా మీతో మాట్లడుతూ మిమల్ని పోలీస్ అధికారులు ఇంట్రాగేట్ చేస్తారు. లైన్‌లో ఉండండి కాల్ కట్ చేయొద్దు, ఎవరికీ చెప్పొద్దంటూ మొదలు పెడతారు. ఈ కాల్ ఏకంగా గంటలు, రోజుల తరబడి సాగుతుంది. మీరు ఓ గదిలోనే బంధిగా, కదలకుండా ఒంటరిగా ఉండేలా చేస్తుంది. ఈ కాల్‌లోనే మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్‌లో బ్యాలెన్స్ అన్ని తెలుసుకుంటారు నేరగాళ్లు. మీ బ్యాంక్ అకౌంట్ ఖాళీ అయ్యేవరకూ మీతో మాట్లాడుతుంటారు. కేవలం ఫోన్ కాల్‌లో మాట్లడుతూనే పని కానిచ్చేస్తారు. అడిగితే మీరు కదిలితే చిక్కులు తప్పవని హెచ్చరించి అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేకుండా చేస్తారు. ఏం చేసినా వీడియో కాల్‌లో ఉండి మాత్రమే చేయాలని షరతులు పెడతారు. చివరకు వాష్‌రూమ్‌కి వెళ్లాలన్నీ వీడియో కాల్‌లో ఉంటూనే చేయాలి. దీన్నే డిజిటల్ అరెస్ట్ అంటారు. పోలీస్ స్టేషన్ అంటనే భయం అందుకే పోలీసు ఉన్నతాధికారులతో భయపెడతారు. డ్రగ్స్ పార్సిల్ అంటూ హడావిడి చేస్తారు. మీకు తెలియి భయాన్ని పరిచయం చేసి దిక్కు తోచని స్థితిలోకి నెట్టేస్తారు. ఇలా ఉక్కిరిబిక్కిరి చేసి నిలువు దోపిడీ చేస్తారు. గుట్టుచప్పుడు కాకుండా లూటీ చేస్తారు. ఇలాంటి కాల్స్ వస్తే 1930 నెంబర్‌కి కాల్ చేయాలని సూచిస్తున్నారు పోలీసులు. ఆ కేటుగాళ్ల సంగతి మేం చూసుకుంటాం అంటున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. మోసపోయి తరువాత ఫిర్యాదు చేయడం సరే. ఈ ఫెడెక్స్ కాల్స్ నుంచి మోసపోక ముందే ఎలా తప్పించుకోవాలనేదానిపై తక్కువ మందికే మాత్రమే అవగాహన ఉంది. ఇలా స్పామ్ కాల్స్ వచ్చినప్పుడు వాటిని లిఫ్ట్ చేయకుండా లైట్ తీసుకోవాలని చెబుతున్నారు టెక్ నిపుణులు. ఒకవేళ లిఫ్ట్ చేసినా కంగారుపడాల్సి పనిలేదని భరోసా ఇస్తున్నారు. ఏఐ టెక్నాలజీ యుగంలో ఈ డిజిటల్ అరెస్ట్ వెనుకున్న వాళ్లను గుర్తించడం ఎందుకు కష్టంగా మారుతోంది. వీళ్లంతా ఎవరు, ఎక్కడి నుంచి కాల్స్ చేస్తారు. వీరిని పట్టుకోవడం, పోయిన సొత్తు రికవరీ చేయడం ఎందుకు కష్టంగా మారుతోందనే సందేహాలు సర్వసాధారణం. డబ్బు సంపాదించడం చాలా కష్టం, కోల్పోవడానికి నిమిషం చాలు. జాగ్రత్తగా లేకుంటే చేటు తప్పదని అంటున్నారు సైబర్ నిపుణులు. సెల్‌ఫోన్ చేతిలో ఉన్నంత వరకు మనకు ప్రమాదం పొంచి ఉందని సైబర్ నిపుణుడు నల్లమోతు శ్రీధర్ అంటున్నారు. ఏమరపాటుగా ఉంటే చిక్కులు తప్పవని హెచ్చరిస్తున్నారు. టెక్నాలజీ వాడటమే కాకుండా దాని వల్ల వచ్చే అనర్థాలపై కూడా కాస్త అవగాహన ఉండాలని సూచిస్తున్నారు.'డిజిటల్ అరెస్ట్, సైబర్ కేటుగాళ్లు నార్త్ ఇండియాలోని జామ్ తారా అనే ప్రదేశం నుంచి ఇలాంటి ఫేక్ కాల్స్ చేస్తారు.

# కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి :రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మూడో వార్డులోని దోభీఘాట్ గ్రౌండ్‌ను ఎమ్మెల్యే గణేష్, కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలని డిఫెన్స్, రాష్ట్ర ప్రభుత్వం కో-ఆర్డినేట్ చేసుకొని ఎలివేటర్ కారిడార్‌పై వేగవంతంగా అడుగులు ముందుకు వేసింద న్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి గణేష్ కృషి చేస్తు న్నారన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, సిద్దిపేట ప్రాంత ప్రజలు నగరానికి రావడానికి ఎంత టైం పడుతుందో.. అల్వాల్ నుంచి అంతే టైం పడుతుందని తెలిపారు. ఇప్పటికే ఎలివేటర్ కారి డార్‌కు శంకుస్థాపన చేసుకున్నామనీ, మహా నగరం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో మారేడుపల్లి వరకు మెట్రో అనుసంధానం పెంచామనీ చెప్పారు. ఎలివేటర్ కారిడార్‌లో భాగంగా రోడ్డు, హైవే, మెట్రో ఒకేసారి నిర్మాణం ఉంటుందన్నారు. మారేడుపల్లి నుంచి అల్వాల్ వరకు ఎలివేటర్ కారిడార్‌తో మెట్రో లింక్ ఉంటే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని చెప్పారు. రవాణాపరంగా ఎలివేటర్ కారిడార్ ఉపయోగ పడుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ సిస్టమ్, రోడ్లు ఇతర అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని చెప్పారు. ఈ గ్రౌండ్ నుంచి ఫుట్‌బాల్ ఆటగాళ్లు ఎంతోమంది వచ్చారని గుర్తు చేశారు. ఈ గ్రౌండ్‌ను స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడుతుం దని తెలిపారు. సికింద్రాబాద్‌లో ఈ గ్రౌండ్ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకా లైన ఉచిత విద్యుత్, గ్యాస్ ఎవరికైనా రాకపోతే సంబంధిత అధికారికి చెప్పాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు వద్దని, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా చూడాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ప్రాసేస్ నడుస్తున్నదన్నారు. గత పాలకులు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకోవడం లేదని, అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నారని చెప్పారు. కులం చెప్పబోమనుకుంటే 999 ఆప్షన్ ఉందని, ఈ సర్వే ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. ఇప్పటికీ 30 శాతం సర్వే పూర్తయిందన్నారు. సర్వే ద్వారా సామాజిక రుగ్మతలు తొలగించొచ్చునన్నారు. సర్వేపై ఎలాంటి అపోహలూ పడొద్దన్నారు. రాజకీయ కుట్ర చేసేవారు ఇలాంటి అపోహలు సృష్టిస్తున్నారని తెలిపారు.

# బస్తీ నిద్రలో రాజాసింగ్‌కు చోటేది?

**- పార్టీ పట్టించుకోవడం మానేసిందా!**
**- బీజేపీ ఆఫీసుకూ దూరంగానే**
**- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజాసింగ్ మధ్య గ్యాప్ తీవ్రమంటూ ప్రచారం**



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ఆ పార్టీ పట్టించుకోవడం మానేసిందా? బస్తీ నిద్ర కార్యక్రమంలో కావాలనే ఆయన పేరును తప్పించిందా? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, రాజాసింగ్‌కు అస్సలు పొసగటం లేదా? అందుకే ఆ ఎమ్మెల్యే బీజేపీ ఆఫీసు మెట్లు ఎక్కడం లేదా? జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అది నిజమే కాబోలు అనిపిస్తోంది. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదటుపెట్టిన కమలం పార్టీ..మూసీ ప్రక్షాళనలో భాగంగా పరివాహక ప్రాంతాల్లో ఇండ్లను ప్రభుత్వం కూల్చేయటాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్నది. సబర్మతి, గంగా నదుల ప్రక్షాళన అంశాన్ని సీఎం, మంత్రులు బలంగా తీసుకురావడంతో మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు..పేదల ఇండ్లను కూల్చడానికే వ్యతిరేకమని గళాన్ని మార్చింది. మూసీ ప్రక్షాళన, హైడ్రా విషయంలో ఇప్పటికే పలువురు బీజేపీ నేతలు భిన్నాభిప్రాయాలను వినిపించిన విషయం తెలిసిందే. దీన్నిబట్టే ఆ పార్టీలో నేతల మధ్య అంతర్గత పోరు జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చటాన్ని రాజకీయ అస్త్రంగా మార్చుకుని ముందుకు సాగేందుకు బీజేపీ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని తలపెట్టింది. బోడుప్పల్ నుంచి పాతబస్తీ వరకు మూసీ పరివాహక ప్రాంతాల్లో 20 చోట్లను ఎంపిక చేసింది. ఆ ప్రాంతాల్లో బీజేపీ నేతలు 16న రాత్రి అక్కడకెళ్లి స్థానికులతో రచ్చబండ నిర్వహించనున్నారు. బాధితుల ఇండ్లలోనే భోజనం చేసి అక్కడే నిద్రించనున్నారు. ఇదీ ఆ ప్రోగ్రాం కార్యాచరణ. 20 ప్రాంతాల్లో పాల్గొనే ముఖ్య నేతల పేర్లనూ ప్రకటించింది. అందులో హైదరాబాద్‌లో ఆ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మాత్రం చోటు దక్కలేదు. ఇతర జిల్లాలకు చెందిన నేతలకు చోటిచ్చి ఆయనకు ఎందుకివ్వలేదనేది చర్చనీయాంశంగా మారింది. గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో రాజాసింగ్ తన అనుచరులకు కార్పొరేటర్లుగా పోటీ చేసే అవకాశం కల్పించే విషయంపై పెద్ద గలాట చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన్ను కొంత కాలం పాటు పార్టీ సస్పెండ్ చేసిన విషయం విదితమే. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆయన తీరు సరిగా ఉండటం లేదనీ, మరో అభ్యర్థికి సీటిస్తారనే చర్చ కూడా జరిగింది. కానీ, జాతీయ నాయకత్వం రాజాసింగ్ వైపే మొగ్గుచూపింది. సీటిచ్చింది. హైదరాబాద్‌లో గెలిచింది ఆయనొక్కడే. వరుసగా మూడు సార్లు గెలిచిన రాజాసింగ్‌ను కాదని ఎల్పీనేతగా మహేశ్వర్‌రెడ్డిని పార్టీ ప్రకటించింది. ఆ పదవి రాజాసింగ్‌కు దక్కకుండా చేయడంలో సీనియర్లు కీలక పాత్ర పోషించారనే విమర్శ ఉంది. ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు, కిషన్‌రెడ్డికి బాగా గ్యాప్ వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. తనను పార్టీలో తొక్కేస్తున్నారనే భావనతో ఉన్న ఆయన గోషామహల్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. పార్టీతోనూ అంటీముట టనట్టుగానే ఉన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరిగిన ఆ పార్టీ ఎల్పీ సమావేశాలకూ దూరంగా ఉంటున్నారు. మొక్కుబడిగా ఒకటెండ్రు రోజులు అసెంబ్లీ సమావేశాలకు హాజరైపో తున్నారు. ఆయన బీజేపీ ఆఫీసు మెట్లు ఎక్కడం చూసి చాలా కాలమైంది. ఈ నేపథ్యంలోనే పార్టీని సీనియర్లు కూడా ఆయన్ను క్రమంగా దూరం పెడుతున్నట్టు, పొమ్మనలేక పొగబెడుతున్నట్టు తెలిసింది. అందుకే ఆయనకు బస్తీ నిద్ర కార్యక్రంలో చోటివ్వలేదనే చర్చ నడుస్తున్నది.

# విద్యారంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**
**- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో టీఎస్‌యూటీఎఫ్**

కరీంనగర్: విద్యారంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మెదక్ %-% నిజామాబాద్ %-% ఆదిలాబాద్ %-% కరీంనగర్ జిల్లాల శాసన మండలి నియోజకవర్గం ఎన్నికల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిరంతరం ప్రభుత్వ విద్యాలయాల రక్షణకు అవసరమైనప్పుడు పోరాటాలు చేసేందుకు, సలహాలు, సూచనలు ఇచ్చే అభ్యర్థిని ఈ నియోజకవర్గంలో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రయివేటు పాఠశాలలు నడుపుతున్న కార్పొరేట్లు, రియల్ ఎస్టేట్ చేసే వారు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీలో ఉంటే వారిని తిరస్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏలను, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయొద్దన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులను ప్రమోషన్ ద్వారా నియమించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ.. మేధావుల సభకు మేధావులను మాత్రమే పంపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో అభ్యుదయవాదులు టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థిగా బరిలో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వటం, నూతన ఉపాధ్యాయులను నియమించడం, ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, పాఠశాలల పరిశుభ్రత కోసం సర్వీస్ పర్సన్లను నియమించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ఇంకా 12వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నందున మరరో డీఎస్సీని వెంబడే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకుని పర్యవే క్షణ పోస్టుల ఖాళీలను ప్రమోషన్ ద్వారా నియమించాలని కోరారు. ప్రైమరీ స్కూల్ టీచర్లకు మాత్రమే కులగణన సరేలో డ్యూటీ వేయడం తగదన్నారు. హైస్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులను కూడా ఉపయోగించుకొని సర్వేని పూర్తి చేయాలన్నారు. సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎ.వెంకటి, డి.సత్యానంద్, జి.శ్రీధర్, 15 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి**




హైదరాబాద్: రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నారాయణగూడలో పీఆర్టీయూటీఎస్ 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, మెడికల్ సరెండర్ లీవ్, టీజీఎల్ఐ, ఉద్యోగ విరమణ సౌకర్యాలు వంటి బిల్లులన్నీ ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దానివల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలనీ, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు కనీస వేతనం (ఎంటీఎస్) అమలు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలనీ, రెండో పీఆర్సీని అమలు చేయాలని కోరారు. గురుకుల పాఠశాలల టైంటేబుల్‌ను విద్యార్థుల సౌకర్యానికి అనుగుణంగా మార్పు చేయాలని సూచించారు. మోడల్ స్కూల్, ఎయిడెడ్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలను అందించాలని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలకు కనీస వేతనం అమలు చేయాలంటూ తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్ రూ.6000లకు పెంచాలి

**- 20 నుంచి వచ్చే నెల 9 వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం**
**- 9న ఛలో హైదరాబాద్ :ఎన్‌పీఆర్‌డీ**



హైదరాబాద్: వికలాంగుల పింఛన్‌ను రూ. ఆరువేలకు పెంచాలనీ, పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 20నుంచి వచ్చే నెల 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేపట్టనున్నట్టు వికలాంగుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఎన్‌పీఆర్‌డీ సమావేశాన్ని అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్‌ను రూ. 6000లకు పెంచుతామనీ, వృద్ధులు, వితంతువుల పింఛన్‌ను రూ. 4000 లకు పెంచుతామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్‌ను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. పింఛన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్ల మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందనీ, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాల్లో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ. 25వేలు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లను బలోపేతం చేసి, అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీ లో చట్టం చేయాలని సూచించారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయిన వారికి వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ,రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు జె రాజు, కాషప్ప, సాయమ్మ, సహాయ కార్యదర్శులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# 23న చెరుకు రైతుల రాష్ట్ర సదస్సు

**- పోస్టర్ ఆవిష్కరించిన రైతు సంఘం నేతలు**
**- రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తాం : టి.సాగర్**




హైదరాబాద్: చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఈ నెల 23న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో చెరుకు రైతు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చెరుకు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అరిబండి ప్రసాద్‌రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, లెల్లెల బాలకృష్ణతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ చెరుకు రైతులు ప్రజలకు తీపిని అందిస్తూ%రొ%వారు మాత్రం చేదును మింగుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. చెరుకు రైతుల ఇబ్బందులను మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బడా కార్పొరేట్ సంస్థలు కారుచౌకగా చక్కరను దిగుమతి చేసుకునేందుకే అనుమతి ఇవ్వడంతో చక్కర పరిశ్రమలు మూత పడుతున్నాయని చెప్పారు. ఆరుగాలం కష్టపడి పండించిన చెరుకును కంపెనీలకు ఇచ్చిన తర్వాత కనీసం నెల రోజులు గడిచినా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. పెండింగ్ డబ్బును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన చక్కర ముసాయిదాను ఉపసంహరించుకోవాలని కోరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీనీ తెరిపిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. చెరుకు టన్నుకు రూ. 4వేలు గిట్టుబాటు ధర ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హర్యానా, పంజాబ్ తరహాలో స్టేట్ అడ్వయిజరీ ప్రైజ్ (ఎస్ఏపీ) ప్రకటించి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.

# కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం

**- కులాలు, భాష పేరుతో ప్రజల విభజన దురదృష్టకరం**
**- 21 నుంచి లోకమంథన్ భాగ్యనగర్ - 2024**
**- అందులో గిరిజన కళాకారులు కళా, చేతివృత్తి ప్రదర్శనలు : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**




హైదరాబాద్: దేశంలో కులాలు, భాష పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. లోకమంథన్ భాగ్యనగర్-2024 కార్యక్రమం ఈ నెల 21న శిల్పారామంలో ప్రారంభమవుతుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో నిర్వహించడం ఇదే తొలిసారి అని చెప్పారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో ఆయన మీడియాతో మాట్లాడారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ ఈమూడు కలిస్తేనే భారతవాసీ అన్నారు. సరైన సమయంలో రాజకీయాలకతీతంగా జాతీయ భావజాలంతో లోకమంథన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా జరగడం గొప్ప విషయమని చెప్పారు. ఆ కార్యక్రమంలో వెయ్యిమందికిపైగా గిరిజన కళాకారులు పాల్గొని తమ చేతివృత్తులు, కళారూపాలను ప్రదర్శిస్తారనీ, స్టాల్స్‌లో ప్రజలకు తమ నైపుణ్యాలను వివరిస్తారని తెలిపారు. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, సమస్యల మీద చర్చ జరపడం, ప్రపంచంలోని సమస్యల పరిష్కారం కోసం ఆలోచనా విధానాన్ని ఏర్పాటు చేసుకోవడం, దానికి కావాల్సిన వ్యవస్థను నిర్మాణ చేసుకోవడం అనే అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయని చెప్పారు. 21న తేదీన స్టాల్స్, ఎగ్జిబిషన్స్, రిజిస్ట్రేషన్ ఉంటుందనీ, ఆ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. 22న ద్రౌపది ముర్ము చేతుల మీదుగా లోక్‌మంథన్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

# మైనర్లకు మద్యం విక్రయిస్తున్న ఆర్ఆర్ వైన్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్**

**-వైన్స్ షాపును వెంటనే సీజ్ చేయాలని మంథని ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు**



మంథని: మంథని పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుండి శ్రీపాద చౌక్ మార్గమధ్యలో గల ఆర్ఆర్ వైన్ షాప్ లో ఆప్కారి శాఖ నిబంధనలకు విరుద్ధంగా 18 సంవత్సరాలు లోపల ఉన్న మైనర్ బాలురకు మద్యం విక్రయిస్తూ డబ్బు సంపాదన పరమావధిగా వారి భవిష్యత్తును నాశనం చేస్తూ ఉన్న ఆర్ఆర్ వైన్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. మంథని పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మంథని ఎక్సైజ్ సీఐ కి పోతరవేని క్రాంతి కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ బెల్ట్ షాపులకు సహకరించే విధంగా సమయపాలన లేకుండా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రారంభం మరియు క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పట్టణ నడిబొడ్డన వైన్స్ ఉండడం మూలంగా వాహనదారులకు ఇబ్బంది కలుగుతూ ప్రమాదాలకు దారితీస్తుందని,గత కొంతకాలం క్రితం ఇదే వైన్ షాప్ ముందు ఇద్దరు వ్యక్తులు తాగి కొట్టుకోవడం మూలంగా రక్తస్రావం జరిగి రెండు గంటలు మంథని అంబేత్కర్ చౌక్ లో హంగామా సృష్టించడం మూలంగా హత్యా యత్నం కేస్ కూడా మంథని పోలిస్ స్టేషన్ లో నమోదు కావడం జరిగిందన్నారు. మైనర్ బాలురకు మద్యం అమ్మడం తో పాటు పలు రకాల అసాంఘిక కార్యక్రమాల అడ్డాకు కారణభూతమవుతుందని ఆరోపించారు. గత కొంత కాలం క్రితం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ఆదేశాలతో మంథని పోలీస్ శాఖ వారు మత్తు రహిత మంథని ని ఏర్పాటు చేయడానికి గంజాయి స్థావరాలపై దాడి చేస్తూ యువతను కౌన్సిలింగ్ ఇస్తూ సరైన దారిలో పెట్టే ప్రయత్నం చేస్తూ ఉండగా ఇటువంటి వైన్స్ షాప్ యజమానులు, సిబ్బంది మాత్రం యువతను పెడదోవా పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇట్టి వైన్ షాప్ ను సీజ్ చేసి యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను క్రాంతి కోరారు.

# ఓటర్ ఐడీ కోసం ఫేక్ యాప్

హైదరాబాద్: ఒక్క ఓటర్ ఐడీ ఉంటే చాలు పాస్‌పోర్ట్ వరకు ప్రభుత్వం ఇచ్చే ప్రతి గుర్తింపు కార్డును కూడా పొందొచ్చు. ఇదే లూప్‌ను పట్టుకున్న ఓ కేటుగాడు వందల సంఖ్యలో నకిలీ సర్టిఫికేట్లు తయారీ సెంటర్‌ను రూపొందించాడు. ఇందులో ప్రభుత్వాఫీసుల్లో పని చేస్తున్న వారిని కూడా భాగస్వాములను చేశాడు. బర్త్ సర్టిఫికేట్ నుంచి విదేశాలకు వెళ్లే పాస్‌పోర్టు వరకు అన్నింటిని హైదరాబాద్‌లోని ఓ గల్లీల్లో అమ్మేస్తున్నాడు. విషయంపై తెలుసుకున్న పోలీసులు నిఘా పెట్టి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఆ కేటుగాడిని. హైదరాబాద్ నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్, మహంకాళీ పోలీసులు కంబైన్డ్ ఆపరేషన్‌లో నకిలీ సర్టిఫికేట్ ముఠా గుట్టు రట్టు అయింది. వీరిలో ఎలగం రాజ్ కుమార్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడు. అతనికి పల్లవి, విజయలక్ష్మి, మహబూబ్, గిరిరాజ్ అనిల్ కుమార్ బండి శంకర్ సహకరించారు. వీళ్లను అరెస్టు చేసిన పోలీసులు 3 కంప్యూటర్లు, ఒక ల్యాప్ టాప్, 2 ప్రింటర్లు, బయో మెట్రిక్ మిషన్, కస్టమర్స్ డేటా ఎంట్రీ బుక్ స్వాధీనం చేసుకున్నారు. లక్షా 50 వేల రూపాయల నగదు కూడా స్వాధీనం చేసుకున్నాడు. సికింద్రాబాద్ ఎస్డీ రోడ్‌లో ఆర్ఎస్ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌ను నిర్వహిస్తున్న ఎలగం రాజ్ కుమార్ షార్ట్ కట్‌లో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఈ దందా మొదలు పెట్టాడు. ముందు మ్యాజికల్ యూనివర్సల్ ఐడీ పోర్టల్ టూల్ అనే యాప్ ద్వారా ఓటర్ ఐడీ రెడీ చేస్తాడు. దాన్ని బేస్ చేసుకొని వారికి కావాల్సిన సర్టిఫికేట్లు తయారు చేసి ఇస్తాడు. రాజ్‌కుమార్ తయారు చేసిన నకిలీ ఆధార్, ఇతర ప్రభుత్వం కార్డులను మహబూబ్ అప్రూవల్ చేయిస్తాడు. అతను సర్వశిక్షా అభియాన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ముందు ఓటర్ ఐడీ కార్డు దాని ఆధారంగా ఆధార్ కార్డు తర్వాత పాన్ కార్డు, బర్త్ సర్టిఫికేట్, అనంతరం పాస్‌పోర్టుకు అప్లై చేస్తాడు.పాస్‌పోర్టు అప్రూవ్ అయ్యేందుకు బండి శంకర్, గిరిరాజ్ అనిల్ కుమార్ సహకరిస్తారు. బండి శంకర్ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా ఉంటే.. అనిల్ జీహెచ్ఎంసీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి. వీటికి గెజిటెడ్ సంతకాలు కావల్సినప్పుడు విజయలక్ష్మి, పల్లవి సంతకాలు చేసేవాళ్లు. వీళ్లంతా ముఠాలుగా ఏర్పడి ఎవరికి ఏం కావాలన్నా తయారు చేసి ఇచ్చే వాళ్లు. నకిలీ పాస్‌పోర్టులు ఎక్కువ నేపాలీ వాళ్లకు అమ్ముకున్నట్టు చెబుతున్నారు. రాజ్ కుమార్ గతంలోనే ఈ నకిలీ సర్టిఫికేట్ కేసులో అరెస్టు అయ్యాడు. అయితే అప్పట్లో తెలివిగా తప్పించుకొని జైలు నుంచి విడుదలయ్యాడు. బయటకు వచ్చినా తన బుద్ధి మానుకోలేదు. ఈ ముఠా ఇప్పటి వరకు 15 వేల ఓటర్ ఐడీ కార్డులు, 10 వేల ఆధార్ కార్డులు, 50 పాస్ పోర్టులు, 1500 పాన్ కార్డులు, వందల సంఖ్యలో బర్త్ సర్టిఫికెట్లు ఫేక్‌గా తయారు చేసి అమ్మేశారు. వారి వద్ద ఉన్న డేటా ఆధారంగా వాటిని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. ఈ ముఠాను కోర్టులో హాజరుపరిచారు.

# రైతులకు చేరువలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని: రైతుల శ్రేయస్సు దృష్ట్యా గ్రామగ్రామానికో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమాసురేష్ రెడ్డి, పుట్టపాక, బిట్టుపల్లి కేంద్రాలను డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, నగరంపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, సూరయ్యపల్లి, కాకర్లపల్లి, మహాబూబ్ పల్లి, గద్దలపల్లి, గోపాల్ పూర్ కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు లేక రైతులు నానా అవస్థలు పడేవారని, సుదూర ప్రాంతంలో గల కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ధాన్యం అమ్ముకోవాలంటే రైతులకు రవాణా చార్జీలు తడిసి మోపెడు కావడంతో పాటు తమ విలువైన సమయం కొనుగోలు కేంద్రాల్లోనే గడిచేదని భావించిన ఆనాటి పౌర సరఫరాల శాఖ మాత్యులు, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఆనాడే రైతులకు చేరువలో ప్రతి గ్రామంలో వరి ధాన్యం కేంద్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రైతులకు గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అధికారులకు ఆదేశాలివ్వడంతో పాటు రైస్ మిల్లర్లను నియంత్రిస్తున్నారని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, ఆరెల్లి కిరణ్, రేపాక శ్రీనివాస్, చెరుకుతోట రమేష్, జంజర్ల గట్టయ్య,లక్ష్మణ్, మేదరవేనఓదెలు,రేపాక శంకర్, కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, చాట్లపల్లి సంతోష్, సవాయి గణేష్, కన్నూరి సుదర్శన్, రేపాక శ్రీకాంత్, ఎడ్ల శ్రావణ్, నల్లి రాజయ్య, మధు, పూదరి సర్వేష్, పోగుల మహేందర్, గువ్వల రాజమల్లు, కొప్పుల రాజయ్య, చంద్రు రాజమల్లు, దాసరి రాములు, మేడ రాజయ్య, పోరెడ్డి తిరుపతి రెడ్డి, దయ్యాల కొమురయ్య, తిరుపతి, నందం, సంఘ సెక్రటరి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో ఏం జరుగుతోంది...

హైదరాబాద్: దేళ్లపాటు అధికారంలో కొనసాగి.. మొదటి సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిని చవిచూసింది. దాంతో రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయింది. అయితే అధికారం కోల్పోయినప్పటి నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైలెంట్ మోడ్‌లోనే ఉండిపోయారు పదేళ్లపాటు అధికారంలో కొనసాగి.. మొదటి సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిని చవిచూసింది. దాంతో రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయింది. అయితే అధికారం కోల్పోయినప్పటి నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైలెంట్ మోడ్‌లోనే ఉండిపోయారు. ప్రజాక్షేత్రంలోకి రాకుండా ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. దాంతో పార్టీని కేటీఆరే ముందుండి నడిపిస్తున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే బీఆర్ఎస్ పార్టీ బాధ్యతలను పూర్తిగా తన తనయుడు కేటీఆర్‌కే అప్పగించారన్న టాక్ నడుస్తోంది.దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి కేటీఆరే ఆ పార్టీపై నిరసన తెలుపుతున్నారు. నిత్యం పార్టీ వైఫల్యాలపై నిలదీస్తూనే ఉన్నారు. ఎక్కడా బీఆర్ఎస్ మైలేజీ తగ్గకుండా జాగ్రత్తపడుతున్నారు. అయితే.. ప్రస్తుతం రాష్ట్రంలో కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ప్రజల సమస్యలపై నిత్యం ప్రశ్నించాల్సింది పోయి ఫాంహౌస్‌కే పరిమితం కావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అనారోగ్య కారణాలా..? ఇతర ఏమైనా కారణాలా..? ఏదైనప్పటికీ కేసీఆర్ స్థానంలోకి కేటీఆర్ వచ్చారు. దాంతో 11 నెలలుగా ఆయనే పార్టీ బాధ్యతలను మీదేసుకొని ముందుకు సాగుతున్నారు. అయితే పదేళ్ల పాటు అధికారంలో ఉండి.. ఒక్కసారిగా అధికారం కోల్పోవడంతో కాస్త ఫ్రస్టేషన్‌లోనూ ఉన్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. కేసీఆర్ వైఖరిపైనా పార్టీలో విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ నమ్ముకొని ఉన్న వారికి ముఖం చాటేయడంపై అసంతృప్తితో ఉన్నారు.ఇవన్నీ ఇలా ఉంటే.. కేసీఆర్ రేపు వస్తారు.. ఎల్లుండి వస్తున్నారు అంటూ ఎప్పటికప్పుడు ఫాంహౌస్ నుంచి లీకేజీలు వస్తూనే ఉన్నాయి. కానీ.. 11 నెలలుగా ఇంతవరకు కేసీఆర్ ప్రజలను కలుసుకున్నది లేదు. ఎప్పటికప్పుడు బయటకు వచ్చేందుకు ముహూర్తాలు చూసుకుంటున్నారన్న టాక్ నడుస్తోంది. కేసీఆర్ పరిస్థితి ఇలా ఉంటే.. ఇక ఆయన కూతురు, ఎమ్మెల్సీ కవిత పరిస్థితి మరోలా ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఆమె ఆరు నెలలపాటు జైలు శిక్ష అనుభవించారు. ఆరు నెలలపాటు తీహార్ జైలులో ఉన్నారు. జైలు జీవితం అనుభవించిన కవిత.. కడిగిన ముత్యంలా బయటకు వస్తానంటూ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. బెయిల్ మీద బయటకు వచ్చాక కూడా తనను అన్యాయంగా అరెస్ట్ చేశారని, ఎవరినీ వదిలిపెట్టనని సవాల్ విసిరారు. అయితే.. ఆమె జైలు నుంచి బయటకు వచ్చి రెండు నెలలు గడుస్తోంది. కానీ.. ఇంతవరకు ఆమె రాజకీయంగా ఎలాంటి ముందడుగు వేయలేదు. అయితే.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి వల్లనో, తండ్రి ఫాంహౌస్‌కే పరిమితం కావడం వల్లనో తెలియదు కానీ.. కవిత కూడా ఇంటికే పరిమితం అయ్యారు. ఆమె కూడా రెండు నెలలుగా ప్రజల్లోకి వచ్చిందే లేదు. అయితే.. అరెస్టు వల్ల ఆమె అవమానంగా భావిస్తున్నట్లుగానూ పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. దాంతోనే కేసీఆర్ తన కూతురును రాజకీయాల్లోకి దూరం పెడుతున్నారా అన్న ప్రచారం కూడా జరుగుతోంది. కేసీఆర్ కుటుంబం నుంచి ఇద్దరికి ఇద్దరు రాజకీయాల్లో నుంచి పక్కన ఉండడంతో.. ఇక బాధ్యతలన్నీ కేటీఆర్, హరీశ్ రావు మీదనే పడ్డాయి. అయితే.. కేసీఆర్, కవిత విషయంలో ముందు ముందు ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయి..? అధినేత ఏం నిర్ణయం తీసుకోబోతున్నారు..? అనేది ఆసక్తికరంగా మారింది. కేడర్‌లో మాత్రం ఈ ఇద్దరు కూడా ప్రజల్లోకి రావాలని కోరుకుంటున్నారు

# సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్ లు పెట్టాలి.



జయశంకర్ భూపాలపల్లి: కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని కొనుగోలు చేసిన ధాన్యపు బస్తాలకు గుర్తింపు నకు అనువుగా రంగుతో గుర్తులు పెట్టాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఘనపురం మండలం, జంగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తూకపు పరికరాన్ని పరిశీలించారు. తూకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన రైతులకు వివరించారు. తాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని తీసుకురావాలని తేమశాతం 17% ఉంటే తక్షణమే కొనుగోలు చేసి ట్రక్ షీట్ జారీ చేయాలని ఇంఛార్జీలను ఆదేశించారు. కొనుగోలు జరిగిన ధాన్యం మిల్లులకు రవాణా చేయాల్సిన బాధ్యత కేంద్రాలు ఇన్చార్జిలదేనని ఆయన పేర్కొన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏదేని తేడా వస్తే మీరే బాధ్యులు అవుతారని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన తర్వాత ధాన్యం తడిచినా, మిల్లర్లు మోసం చేసిన అందుకు బాధ్యత కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలే అవుతారని ఆయన పేర్కొన్నారు. తేడా రాకుండా చూడాల్సిన బాధ్యత మీదేనని ఆయన స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఉపేక్షించలేదని రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బంది రాకుండా తీకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ఆయన తెలిపారు. రవాణాలో జాప్యం చేస్తే ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిసంచులు, తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార అధికారి వాలియా నాయక్, ఎంపీడీవో భాస్కర్, పిఏసీఎస్ చైర్మన్ కుమార్, డైరెక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లో సెన్సేషన్ తప్పదా !

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. అటు ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోందితెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. అటు ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోంది. ఇప్పటికే ఈ -కార్ రేసింగులో ఆధారాలు లభ్యం కావడం.. కేటీఆర్ ఈ కేసులో కీలకంగా ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది. ఇప్పటికే కేటీఆర్ విచారణ నిమిత్తం గవర్నర్‌ను కలిసిన ప్రభుత్వం.. గవర్నర్ నుంచి పర్మిషన్ రాగానే ఈ కేసులో మరింత ముందుకు దూసుకెళ్లనుంది. ఇదిలా ఉంటే.. ఇటీవలే మంత్రి పొంగులేటి రాష్ట్రంలో బాంబులు పేలబోతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి రాష్ట్రంలో ఏం జరుగబోతోందని అందరూ ఆసక్తి ఎదురుచూస్తున్నారు. గత రెండు రోజులుగా తెలంగాణ రాజకీయాలతో ఢిల్లీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫార్ములా ఈ -కారు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇటీవల ఒక్కసారిగా ఢిల్లీలో ప్రత్యక్షం అయ్యారు. రేవంత్, పొంగులేటిని జైలుకు పంపిస్తానంటూ ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఓ టెండర్ల అంశంపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. అయితే.. ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ఫిర్యాదు చేసినంత మాత్రాన కేంద్రం వీరిద్దరిపై యాక్షన్‌కు దిగుతుందా అంటే అది అనుమానాలు కలిగించే అంశమే అని చెప్పాలి. కేవలం ఒక పథకాన్ని తీసుకొని.. అందులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తే కేటీఆర్ మాటలను కేంద్రం కూడా ఏ మేరకు నమ్ముతుందా అన్నది తెలియకుండా ఉంది. కేటీఆర్ ఫిర్యాదు చేసినంత మాత్రాన వారిద్దరిని జైలుకు పంపించరు అనే విషయం కేటీఆర్‌కు తెలియదా..?ఇదిలా ఉంటే కేటీఆర్ ఢిల్లీ పర్యటన వెనుక కాంగ్రెస్ నేతల ఆరోపణలు మరో విధంగా ఉన్నారు. ఇప్పటికే ఈ-కార్ రేసు కేసు చివరి దశకు చేరుకుందని, కేటీఆర్‌ను ఎప్పుడైనా విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని వారు అంటున్నారు. అందుకే.. దాని నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని ఆరోపించారు. మరవైపు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కీలక నేతలను అరెస్ట్ చేయాలంటే బీజేపీ పర్మిషన్ తప్పనిసరి అనే టాక్ నడుస్తున్నది. కేటీఆర్ ప్రభుత్వంతో సంబంధం లేకుండా తప్పులు చేసి ఉంటే.. అవినీతికి పాల్పడి ఉంటే కేసులు పెట్టి అరెస్టు చేయడానికి గవర్నర్ పర్మిషన్ అక్కర్లేదు. కానీ.. ప్రభుత్వం జరిగిన అవినీతిపైనా చర్యలు తీసుకునేందుకు, విచారించేందుకు కేటీఆర్‌ను పిలవాలంటే గవర్నర్ పర్మిషన్ తప్పనిసరి. అందుకే.. గవర్నర్ పర్మిషన్ కోసం కాంగ్రెస్ ఎదురుచూస్తూనే ఉంది. ఫార్ములా ఈ -కారు రేసు వ్యవహారంలో రూ.55 కోట్లు ఆర్థిక శాఖ అనుమతులు లేకుండానే విదేశీ కంపెనీలకు మళ్లించారు. వాటికి సంబంధించి ఎలాంటి లెక్కాపత్రం లేకుండా పోయింది. కేవలం నోటిమాటగా కేటీఆర్ మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి చెబితే.. వాటిని రిలీజ్ చేశారు. అందుకే.. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు కాంగ్రెస్ అగ్రెసివ్‌గా ముందుకు సాగుతోంది. గవర్నర్ అనుమతిస్తే అరెస్ట్ కూడా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే.. ఇంకా గవర్నర్ నుంచి అనుమతి రాలేదు. నిన్న జాతీయ మీడియాతో మాట్లాడిన సందర్భంలోనూ రేవంత్ ఈ వ్యాఖ్యలనే చేశారు. గవర్నర్‌ను పర్మిషన్ కోసం 15 రోజులు అవుతున్నదని, ఇంతవరకు అనుమతి ఇవ్వలేదని రేవంత్ చెప్పారు. పర్మిషన్ రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అటు.. కేటీఆర్ మాత్రం రేవంత్, పొంగులేటిలను అరెస్ట్ చేపిస్తానంటూ తిరుగుతున్నారు. వీరి వివాదాల ప్రకారం వచ్చే వారంలో ఖచ్చితంగా సెన్సేషనల్ జరగబోతున్నదనే అర్థం అవుతోంది. మరోవైపు.. ముందుగా ఎవరు అరెస్ట్ అవుతారు..? ఎవరు జైలుకు వెళ్తారు..? ఎవరు విచారణకు హాజరు కావాల్సి వస్తుంది..? అనేది ఆసక్తికరంగా మారింది

# హైదరాబాదులో మరో మెగా టోర్నమెంట్


**- ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్ బాల్ మ్యాచ్ కు ఆదిత్యం ఇవ్వబోతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ**

**- గచ్చిబౌలి స్టేడియం లో ఘనంగా ఏర్పాట్లు**

**- సీఎం రేవంత్ ప్రోత్సాహంతో మరిన్ని క్రీడాభివృద్ధి కార్యక్రమాలు**

హైదరాబాద్: మరో మెగా టోర్నమెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వబోతుంది . ఇందుకు గచ్చిబౌలి స్టేడియం వేదిక కానుంది. నవంబర్ 18 వ తేదీ సోమవారం నాడు జిఎంసిబి స్టేడియం, గచ్చిబౌలిలో ఇండియా మలేషియా జట్ల మధ్య ఫీఫా ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ముమ్మరంగా పూర్తి చేస్తోంది. మొన్న అక్టోబర్ 3, 6,9 వ తేదీల్లో ఇండియా సిరియా మారిషస్ జట్ల మధ్య ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ మ్యాచ్ కు అతిద్యం ఇచ్చిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఇండియా మలేషియా జట్ల మధ్య ఈ ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వబోతుంది. ఈ తరహా ఫిఫా ఫ్రెండ్లీ కప్ హైదరాబాద్ నగరంలో జరగడం ఇది మొదటిసారి కావడం విశేషం. ఎంతో ఘనమైన చరిత్ర కలిగి, ఫుట్బాల్ ఒలంపియన్ల కేంద్రంగా పేరుగాంచి భారతీయ ఫుట్ బాల్ క్రీడకు కేంద్రంగా వెలుగొందిన హైదరాబాద్ నగరంలో ఫుట్బాల్ క్రీడా తన చారిత్రక వైభవాన్ని కోల్పోతుంది. దశాబ్దాలుగా విస్మరించబడి, దినదినం క్షీణించిపోతున్న ఈ క్రీడకు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రేవంత్ రెడ్డి అనేకసార్లు ప్రకటించారు.స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వివిధ ఫుట్ బాల్ క్రీడల్లో పాల్గొని నగర క్రీడాకారులను ఉత్తేజ పరిచిన సంగతి విధితమే! అంతేకాకుండా ఇటీవల సీఎం కప్ 20 24 టార్చ్ రిలే సందర్భంగా జూనియర్ ఫుట్ బాల్ టీమ్ ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా అక్టోబర్ 3, 6,9 వ తేదీల్లో ఫిఫా ఇంటర్ కాంటినెంటల్ ఫుట్ బాల్ కప్పుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆతిథ్యం ఇచ్చి ఘనంగా నిర్వహించి హైదరాబాద్ నగర క్రీడాభిమానుల అభిమానం చూరగొంది. ఆ మ్యాచ్ ను నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫిఫా మరియు ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ ప్రతినిధులప్రశంసలు అందుకుంది

# సియోల్‌లో హన్‌నది పరిశీలించిన స్పీకర్ బృందం



హైదరాబాద్: గతంలో మురికి, కాలుష్యాన్ని వెదజల్లుతూ%ఔ%సియోల్ నగరం మధ్య నుంచి ప్రవహించే హన్‌నదిని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నేతృత్వంలోని బృందం పరిశీలించింది. సౌత్ కొరియా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశానికి చేరుకుంది. ఇరవై ఏండ్ల క్రితం ఆ నదిని శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారని స్పీకర్ తెలిపారు. అదే విధంగా చియాంగీచాన్ నది వెంట మౌలిక సదుపాయాలు కల్పిచడంతోపాటు పర్యాటకం బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. అదే తరహాలో హైదరాబాద్‌లోని మూసీ నది పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీనది పునరుజ్జీవనం, సుందరీకరణ పూర్తి చేస్తే హైదరాబాద్ నగరం పర్యాటక ప్రదేశంగా మారబోతున్నదని చెప్పారు. ఈ పర్యటన బృందంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు ఉన్నారు.

# ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో ఎనిమిదో స్థానంలో భారత్

న్యూఢిల్లీ నవంబర్ 16: జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మన దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2-3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15 రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు. చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది. న్యూఢిల్లీ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.ప్రపంచంలో అతి పెద్ద రోదసి




ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మనదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2-3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15 రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు. చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది.

# వచ్చే ఏడాది నుంచి డిగ్రీలో కొత్త సిలబస్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో ఆరేళ్ల తర్వాత కొత్త పాఠ్య ప్రణాళికరానుంది. ఈ మేరకు డిగ్రీ సిలబస్‌ను సమీక్షించి ఇప్పటికి అవసరాలకు తగ్గట్లు మార్చాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఇంజినీరింగ్ కోర్సులకు యూనివర్సిటీలు మూడేళ్లకోసారి రివిజన్ చేస్తుండగా, సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మాత్రం ఎప్పటికప్పుడు మార్పులకు నోచుకోవడం లేదు. నామమాత్రంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి, పరీక్షలు నిర్వహించి, పట్టాలిచ్చి పంపించేస్తున్నారు. దీంతో ఆయా డిగ్రీలు వారికి ఏ విధంగానూ ఉపయోగపడక అవస్థలు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ సిలబస్‌ను మార్చేందుకు ఉన్నత విద్యామండలి కార్యచరన రూపొందించింది.తెలంగాణ రాష్ట్రంలో ఏటా ఇంజినీరింగ్‌లో దాదాపు లక్ష మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఎం, బీబీఏ, బీసీఏల్లో 2 లక్షల మంది విద్యార్థులు చేరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, యూనివర్సిటీ, రెసిడెన్షియల్, ప్రైవేట్, డిగ్రీ కళాశాలలు 1100 వరకు ఉన్నాయి. వాటిలో 80 ప్రభుత్వ, మరో 20 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు యూజీసీ ప్రతిపత్తి ఉంది. దీంతో ఆ కాలేజీలకు 20 నుంచి 30 శాతం సిలబస్ మార్చుకునే అవకాశం ఉంది. దీంతో అవి ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నాయి. మిగిలిన కాలేజీల్లో మాత్రం ఉన్నత విద్యామండలి నిర్ణయించిందే సిలబస్‌గా కొనసాగుతుంది. ప్రస్తుతం నైపుణ్యం ఉన్న విద్యార్థులకే ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయి. ఈ క్రమంలో నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను సమీక్షించి, నేటి అవసరాలకు తగ్గట్లుగా దానిని మార్చాలని విద్యామండలి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి త్వరలో సబ్జెక్టు రివిజన్ కమిటీలను నియామకం చేయనుంది. ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు దక్కేలా వారిలో నైపుణ్యాలను పెంచడం, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం ధ్యేయంగా సిలబస్‌లో మార్పులు చేసేందుకు సంకల్పించింది. దీనితోపాటు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులకు పెద్దపీట వేయడంవంటి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. వీలైనంత వరకు డిగ్రీ కొత్త సిలబస్‌కు సాంకేతికతను మిళితం చేయాలని యోచిస్తుంది.తరగతి గది బోధనకు ప్రాధాన్యం తగ్గించి ప్రాక్టికల్స్‌కు పెద్దపీట వేయాలని నిపుణులు సూచిస్తురు. ఉన్నత విద్యామండలి మాత్రం త్వరలో సబ్జెక్టులు వారీగా నిపుణుల కమిటీలను నియమించి సమీక్షించాలని నిర్ణయించినట్లు సమాచారం. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమల్లోకి తీసుకువచ్చేలా కార్యచరణ రూపొందిస్తుంది. విద్యామండలి నిర్ణయించిన సిలబస్‌తో తెలుగు అకాడమీ పాఠ్య పుస్తకాలను సైతం ముద్రించనున్నారు. కాగా రాష్ట్రంలో చివరిసారిగా 2019లో డిగ్రీ పాఠ్యప్రణాళికను మార్చారు. అంటే ఇప్పటి వరకు 6 విద్యా సంవత్సరాలు పూర్తయ్యాయి. గత మూడేళ్లలో బీకాం డేటా సైన్స్, బీఎస్సీ ఏఐ అండ్ ఎంఎల్ లాంటి విభిన్న కోర్సులను ప్రవేశపెట్టినా పాఠ్య ప్రణాళిక మార్పుపై మాత్రం పెద్దగా దృష్టి సారించలేదు. ఈ విద్యాసంవత్సరం పూర్తయ్యేలోగా అన్ని డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మార్చాలని ఉన్నత విద్యామండలి అడుగులు వేస్తుంది.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు తీపి కబురు.. ఏటా నవంబర్‌లో పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించడం ప్రహసనంగా ఉంటుంది. వృద్ధాప్యంలో పెన్షనర్ బతికే ఉన్నామంటూ ధృవీకరణ సమర్పించాల్సి ఉంటుంది. గతంలో పెన్షనర్లు బ్యాంకుల్లో లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి వచ్చేది. ఆధార్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొన్నేళ్లుగా జీవన్ ప్రమాణ్‌లో బయో మెట్రిక్ నమోదు చేస్తున్నారు. పిపిఎఫ్ ఖాతాలతో ఆధార్ సంఖ్యను అనుసంధానించి వాటి ఆధారంగా పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్లను అమోదిస్తున్నారు.

**ఇక డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్...**

పెన్షనర్లు నడవగలిగిన స్థితిలో ఉంటే ఫర్లేదు కానీ వయసు మళ్లిన వారికి మాత్రం లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించడం పెద్ద శ్రమే అవుతోంది. దీనికి పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వ జీవన్ ప్రమాణ్, ఉడాయ్‌లు సంయుక్తంగా ఫేషియల్ రికగ్నేషన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించే అవకాశం కల్పిస్తున్నాయి. ఐరిస్ ద్వారా ఇందులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చు.పెన్షనర్లు ఇకపై ఇంటి నుంచి లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించవచ్చు. మొబైల్ ఫోన్ ఉంటే చాలు సొంతంగా లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించడాని అనుమతిస్తున్నారు.పెన్షనర్ మొదట తమ ఫోన్లో ఆధార్ ఫేస్ ఆర్‌డి యాప్‌ను తమ ఫోన్లో ఇన్‌స్టాల్ చేయాల్సి ఉంటుంది. అందులో తమ వివరాలను ధృవీకరించాల్సి ఉంటుంది. తర్వాత జీవన్ ప్రమాణ్ ఫేస్ అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేయాల్సి ఉంటుంది. ఇందులో ఆపరేటర్ ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇక్కడ పెన్షనర్‌నే ఆపరేటర్‌గా పరిగణించాలి. చివరగా పెన్షనర్ ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. ఇందుకు జీవన్ ప్రమాణ్ యాప్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అందులో వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలి. ఆధార్ కార్డు, ఆధార్ నంబర్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో అనుసంధానించి ఉన్న మొబైల్ నంబర్‌కు ఓటీపీ అందుతుంది. డిజిటల్ జీవన్ ప్రమాణ్ సమర్పించడానికి పెన్షనర్ పేరు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలాల్సి ఉంటుంది. పెన్షన్ రకాన్ని వెల్లడించాలి. పెన్షన్ జారీ చేసిన వివరాలను నమోదు చేయాలి. ఎవరి ద్వారా పెన్షన్ అందుకుంటున్నారో పేర్కొనాలి.

తర్వాత పిపిఓ నంబర్‌ను ఎంటర్ చేయాలి. పెన్షన్ అకౌంట్ నంబర్ తెలుపాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఆ వివరాలను ధృవీకరిస్తున్నట్టు టెక్ చేయాల్సి ఉంటుంది. చివరగా సబ్‌మిట్ బటన్ నొక్కాలి. లైఫ్ సర్టిఫికెట్ విజయవంతంగా సమర్పిస్తే మొబైల్ నంబర్‌కు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించినట్టు సందేశం అందుతుంది.

**కెమెరా నాణ్యత స్పష్టంగా ఉండాలి...**

ఇంటి నుంచి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయడానికి మొబైల్ కెమెరా నాణ్య బాగుండాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే స్టోర్ రివ్యూలను బట్టి కేవలం నాణ్యమైన మొబైల్ కెమెరాలతో మాత్రమే ఫేస్ రికగ్నేషన్ సాధ్యమవుతున్నట్టు ఈ యాప్‌లను ఇప్పటికే వినియోగించిన వారు పేర్కొన్నారు. ప్లే స్టోర్ రివ్యూలో ఎక్కువ మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నారు.యాప్‌లో మొబైల్ కెమెరాను ముఖానికి దగ్గరగా కంటి పాపను గుర్తించేలా పెట్టినపుడు మాత్రమే ఉడాయ్ ఫేస్ ఆర్‌డి యాప్ పనిచేస్తున్నట్టు పలువురు ఫిర్యాదు చేశారు. ఫేస్ యాప్‌గా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను పేర్కొన్నప్పటికి ఐరిస్ ఆధారంగా ఇవి పనిచేస్తున్నట్టు ప్లే స్టోర్ రివ్యూల ఆధారంగా తెలుస్తోంది.

## అన్ని ఆధారాలతోనే కొడంగల్ నిందితులపై చర్యలు

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా కలెక్టర్ దాడి విషయంలో అన్ని ఆధారాల తోనే భాద్యులపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని... ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టడం లేదని మాజీ మంత్రి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కార్పొరేటర్ లతో కలిసి కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు దానం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలలో కూడా ఉద్దేశపూర్వకంగా కొంతమంది నాయకుల ఫోన్లు ట్యాపింగ్ కు గురయ్యాయని దానం తెలిపారు.వాటి ఆధారాలతోనే మాజీ ఎమ్మెల్యే లకు నోటీసులు ఇచ్చారన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.అలాగే కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని కొంత మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని..ప్రజా ప్రభుత్వంలో ఆలస్యం అయిన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలుఅందుతాయని దానం స్పష్టం చేశారు.

# వారసులకు ఉద్యోగాలివ్వండి




**- ప్రభుత్వం ఇచ్చిన జీవోను ప్రభుత్వమే అమలు చేయకపోతే ఎలా?**

**- నియామక ఉత్తర్వుల కోసం వీఆర్ఏల ఎదురుచూపు**

హైదరాబాద్: 'గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)గా పనిచేస్తూ 61ఏండ్లు నిండిన వారి వారసులకు ఉద్యోగాలివ్వాలి. వాస్తవంగా వీరికి ఉద్యోగాలివ్వాలంటూ గతేడాది జులైలోనే ఉత్తర్వులు వచ్చాయి. ఆ ఉత్తర్వుల మేరకు అవసరమైన పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ కూడా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రెవెన్యూ సేవల్లో ఉన్న 3,797 మంది వీఆర్ఏలకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వటం లేదు? వీరినెందుకు త్రిశంకు స్వర్గంలో వదిలిపెట్టారు?. గత ప్రభుత్వం జీవో ఇస్తే దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? వీఆర్ఏలకు శాశ్వత పరిష్కారం వెతుక్కునే సమయం ఆసన్నమయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.'అంటూ పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ కన్వీనర్ వంగూరు రాములు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాజ్యసభ మాజీ సభ్యులు ఆర్ కృష్ణయ్య, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి, డీసీఏ అధ్యక్షులు లచ్చిరెడ్డి, ట్రెసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగ రవీందర్, గౌతం వీఆర్ఏ పూర్వ జేఏసీ కన్వీనర్ రమేష్ బహదూర్ మాట్లాడారు.ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ వీఆర్ఏలకు 81,85 జీవోలు రావటంతో కొందరికి బాధలు తప్పట్లేదన్నారు. 3,797 మందిని త్రిశంకు స్వర్గంలో వదిలిపెట్టటం అన్యాయమన్నారు. వారసులకు ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో వీఆర్ఏలకు శాశ్వత పరిష్కారం వెతుక్కునే సమయం వచ్చిందన్నారు. స్పష్టమైన జాబ్ చార్ట్ ఉండాలని చెప్పారు. నిర్దిష్టమైన రిపోర్ట్ రాసి ప్రభుత్వానికి ఇద్దామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. గత పదేండ్లుగా నియామకాలు కలగా మిగిలాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రెవెన్యూ శాఖ పనితీరు మరువలేనిదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆధారంగా 3,797 మందికి ఉద్యోగాలు అవకాశాలు ఇవ్వాలన్నారు. గ్రామ నైసర్గిక స్వరూపం వీఆర్ఏలకు తెలుసనిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ అన్నారు. కరువు, కాటాకాలు వచ్చినప్పుడు వీరి పాత్ర కీలకమని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. వీఆర్ఏలవి గొంతెమ్మ కోర్కెలు కావన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. వీఆర్ఏల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో తమ బతుకులు మారతాయనుకున్నారు.. కానీ..ఆ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. అందుకే ఆ సర్కార్‌ను పారదోలామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో పోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్మికుల కష్టాలు పట్టించుకోకుండా..నువ్వు దొంగ అంటే నువ్వే దొంగ అంటూ నిందలేసుకుంటూ కాల గడుపుతున్నారనీ, కడుపుకాలినోడు..ఏదో ఒక రోజు ఇద్దరి భరతం పడతారని హెచ్చరించారు. వీఆర్ఏలు చేసే పోరాటానికి సీఐటీయూ సంఘీభావం ప్రకటిస్తున్నదన్నారు. రాఘవాచారి మాట్లాడుతూ.. జీవో ఇచ్చిన ప్రభుత్వం పోయిందన్నారు. ఈ ప్రభుత్వమైనా వీరికి ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. భద్రతతో కూడిన ఉద్యోగం కావాలన్నారు. వంగూరి రాములు మాట్లాడుతూ జీవో ఇచ్చారు కదా? దాన్ని అమలు చేయాలని అడగటం నేరమెలా అవుతుందని ప్రశ్నించారు. రెవెన్యూ, ఉద్యోగ సంఘాల నేతలకు, నాయకులకు వినతి పత్రాలిచ్చామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏ వారసులు ఆర్థికంగా చితికి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదినెల్లయినా వీఆర్ఏల సమస్యలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. 300 మంది వీఆర్ఏ లు, వారి వారసులు చనిపోగా మరికొందరు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ వీఆర్ఏల ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఈ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. వంగ రవీందర్, గౌతం, రమేష్ మాట్లాడుతూ వీఆర్ఏలు ఉంటే వికారాబాద్ ఘటన జరిగేది కాదన్నారు. గజ్వేల్‌లో భూ సేకరణ సక్రమంగా జరగటానికి వీఆర్ఏలే కారణమన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏ వారసులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

**- ఒక్క మెగావాట్ ప్లాంట్‌కి మూడు కోట్ల రూపాయల వ్యయం**

**- వెయ్యి మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు కసరత్తు**

**- ఇంధన శాఖకు ప్రతిపాదనలు పంపిన పంచాయతీరాజ్ శాఖ**

**- అనుమతిపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి**

హైదరాబాద్: రాష్ట్రంలో మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను కేటాయించేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. దానికి సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ ఇప్పటికే ఇంధన శాఖకు పంపినట్టు తెలుస్తున్నది. మహిళా సంఘాల సభ్యులకు సోలార్ ప్లాంట్లు ఇప్పించే విషయంపై రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటి వరకూ అల్లికలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తదితర చిన్నచిన్న వ్యాపారాలకే పరిమితమైన మహిళా సంఘాల సభ్యులు సొంతకాళ్లపై ఆర్థికంగా మరింత నిలదొక్కుకునేందుకు, మహిళా సాధికారత స్వావలంబనకు ఈ పథకం అమలు కీలక మలుపు కాబోతున్నది. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వేయి మేగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లను కేటాయించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కసరత్తులు మొదలుపెట్టింది. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయిస్తే అనువైన భూములను గుర్తించి మహిళా సంఘాలకు లేదా సమాఖ్యలకు లీజుకు భూములను ఇప్పిస్తామని ఇంధన శాఖ వద్ద ప్రతిపాదనలు పెట్టింది. ఒక్క మెగా వాట్ ప్లాంట్‌కి మూడు కోట్ల రూపాయల వ్యయం చేయనున్నది. అందులో మహిళా సంఘాలు 10 శాతం వాటా పెడితే 90 శాతం బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించేలా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. రూ. 5 లక్షల గరిష్ట పరిమితి మించుతుండటంతో వడ్డీ లేని రుణాలను ఇవ్వటం సాంకేతికంగా సాధ్యం కాని పక్షంలో వడ్డీలో రాయితీ కల్పించాలనీ, అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి సోలార్ ప్లాంట్లు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం దృష్టికి సీతక్క తీసుకెళ్లారు. ఇంధన శాఖ అనుమతులిస్తే వారంలోపు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఇన్స్టాలేషన్ పూర్తిచేసేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఏర్పాట్లు చేసుకుంటున్నది. ఒక్క మెగావాట్ ఉత్పత్తిపై ఏడాదికి రూ.30 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. ఇంధన శాఖ ఆమోదం తెలపడమే మిగిలి ఉంది. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ల కేటాయింపు గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి మరింత దోహదపడనున్నది.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంపై మంత్రి సీతక్క సూచనలు, ఆదేశాలతో ఆ శాఖ అధికారులు ఇప్పటికే మహిళా సంఘాల కోసం 17 వ్యాపారాలను గుర్తించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టుపని, మహిళా శక్తి క్యాంటిన్లతో పాటు పలు రకాల వ్యాపారాల్లోకి మహిళా సంఘాలు ప్రవేశించిన విషయం విదితమే. మహిళా సంఘాలు సొంతంగా బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థ ద్వారా నడిపించే కసరత్తు కూడా జరుగుతున్నది. ఈ పథకాలకు గానూ బ్యాంక్ లింకేజ్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇస్తూ మహిళా సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఇప్పటికే మహిళా సంఘాలకు రూ. 11 వేల కోట్ల బ్యాంక్ రుణాలను ప్రభుత్వం ఇచ్చింది. వడ్డీ కింద రూ. 350 కోట్లను బ్యాంకులకు ప్రజాప్రభుత్వం చెల్లించింది.

# ముంపు ముప్పు తప్పేదెప్పుడు..?

**- కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో తిప్పలు**

**- పరిసర గ్రామాల్లో వందల ఎకరాల్లో పంటలు మునక**

**- హామీలకే పరిమితమవుతున్న కరకట్ట నిర్మాణం**

**- వర్షాకాలం రాగానే అన్నదాతల ఆందోళన**




ఆదిలాబాద్ : రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మేలు జరగడం పక్కన పెడితే.. నష్టం మాత్రం చవి చూడాల్సి వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల నుంచి వచ్చే నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒకే దగ్గర నిల్వ చేయాలని గత ప్రభుత్వం భావించింది. తద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరందించాలనే ఉద్దేశంతో కాళేశ్వరం వద్ద భారీ ప్రాజెక్టు నిర్మించింది. ఈ ప్రాజెక్టు దిగువన మంచిర్యాల జిల్లాలో అన్నారం, సుందిళ్ల(పార్వతి), ఎల్లంపల్లి బ్యారేజీలను నిర్మించింది. ప్రతి ఏటా ఎగువ నుంచి వచ్చే నీటిని వీటిలో నిల్వ చేస్తోంది. ఐదేండ్ల కిందట ఈ ప్రాజెక్టుతోపాటు బ్యారేజీలు పూర్తికావడంతో నీటిని నిల్వ చేస్తోంది. ఈ ఏడాది మాత్రం ప్రాజెక్టుకు గండి పడిందనే కారణంగా ప్రభుత్వం నీటి నిల్వ చేయలేదు. కానీ నాలుగేండ్లుగా అన్నారం బ్యారేజీ దిగువన ఉన్న జైపూర్ మండలంలోని వేలాల, శివ్వారం గ్రామ పరిసరాల్లోని వందల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి. వేలాలలో సుమారు 100 ఎకరాల వరకు ముంపునకు గురికాగా.. శివ్వారంలో సుమారు 31 ఎకరాల వరకు ముంపునకు గురవుతున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రతి ఏటా వరదలు రావడంతో ఈ బ్యారేజీ దిగువన ఉన్న పంట పొలాలు వరద పాలవుతున్నాయి. పొలాల్లోని వ్యవసాయ పరికరాలు, రసాయనిక ఎరువులు కొట్టుకుపోవడంతోపాటు ఒండ్రు మట్టి కొట్టుకొస్తుండటంతో నేల సారం దెబ్బతింటోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా ఇదే సమస్య ఎదురవుతుండటం కారణంగా ఆయా గ్రామాల్లోని రైతులు వ్యవసాయం చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**